

ఆంధ్రకు సోల్ ఏజెంట్లు :
శ్రీనివాసా మెడికల్ & ఫ్యాన్సీ వర్క్సు
రేపల్లె, గుంటూరు జిల్లా (ఎ. పి.)

303326

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ సోమవారం 12-10-1970 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 57 సంచిక 188 6 పుటలు 12 పైసలు

పండిత డి. గోపాలాచార్యులవారి
రక్తశోధక రక్తవృద్ధికి
చ్యవనప్రాశన దగ్గులకు
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం (ప్రై) లిమిటెడ్
100, జి.ఎన్.రోడ్, మదరాసు-17

జిల్లా డెవలప్‌మెంటు బోర్డులలో అనధికారుల ప్రాతినిధ్యం పెంపు

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు

జిల్లా కలెక్టరు, పరిషత్తు అధ్యక్షునితో పాటు సమితుల అధ్యక్షులకు, ఎం.ఎల్.ఏ.లకు స్థానం

హైదరాబాద్, అక్టోబరు 11: పంచాయతీ సమితుల అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు, సంఘ సేవకులువంటి అనధికారులకు ఇతోధికంగా స్థానం కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటి జిల్లా డెవలప్‌మెంటు బోర్డులను విస్తృతి పరచింది.

జిల్లా కలెక్టరు ఇక ముందు కూడా జిల్లా డెవలప్‌మెంట్ బోర్డు అధ్యక్షుడుగా కొనసాగుతారు.

ఈ సందర్భంలో ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వు జిల్లా డెవలప్‌మెంటు బోర్డుల అధికారాలను, విధులను జిల్లా పరిషత్తుల మొదటి స్థాయి సంఘానికి బదిలీ చేసింది.

ఇంతవరకు జిల్లాడెవలప్‌మెంట్ బోర్డులో జిల్లా కలెక్టరు, జిల్లా పరిషత్తు అధ్యక్షుడు సభ్యులుగా ఉంటూ వచ్చారు.

ఎలా టి. ఈ సంఘం [illegible] రించి 1967 డిసెంబరు మాసంలో జిల్లా డెవలప్‌మెంటు బోర్డులు ఏర్పడ్డాయి. జిల్లా స్థాయిలో అధికారుల బాధ్యతని నిర్వహించేందుకు, జిల్లా కలెక్టరు జిల్లా అభివృద్ధి కార్యకలాపాల పై తన దృష్టిని కేంద్రీకరించ గలగడానికి పరిపాలన సంబంధమైన ఆయన విధులను తగ్గించేందుకు ఈ బోర్డులు ఏర్పాటు చేయడం జరిగింది.

జిల్లా డెవలప్‌మెంటు బోర్డులో జిల్లా పరిషత్తు అధ్యక్షుణ్ణి ద్వితీయ స్థానానికి నెట్టి వేసి కలెక్టరు పెత్తనం చెలాయిస్తున్నారని ఇటీవల కొంత కాలంగా విమర్శ వస్తోంది.

ఇప్పుడు కొత్తగా జారీ అయిన ఉత్తర్వు ఈవిమర్శను నివారిస్తుంది. అనధికారులకు ఇతోధికంగా ప్రాతినిధ్యం కల్పించి, జిల్లా డెవలప్‌మెంటు బోర్డుల ప్రాతినిధ్యాన్ని విస్తృతం చేయడం జరిగింది. జిల్లా పరిషత్తుల జనరల్ బాడీని, జిల్లా డెవలప్‌మెంటు బోర్డులుగా మార్చే ప్రతిపాదనను కూడా ప్రభుత్వం పరిశీలించింది కాని, అది ఆచరణసాధ్యం కాదని విరమించుకున్నది.

జిల్లా డెవలప్‌మెంటు బోర్డు అధ్యక్షుడుగా కొనసాగే జిల్లా కలెక్టరు, ఉత్పత్తికి ప్రాధాన్యత గల వ్యవసాయం, సహకారం వంటి శాఖల పై జిల్లాస్థాయిలో తమ అధికారాలను చెలాయిస్తారు.

చరన్‌సింగ్‌తో టి. ఎన్. సింగ్ చర్చలు

లక్నో, అక్టోబర్ 11 : ఉత్తరప్రదేశ్‌లో అయిదు పార్టీల సంయుక్త విధాయకదళ్ కొత్త నాయకునిగా ఎన్నికయిన శ్రీ టి.ఎన్. సింగ్ నేడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ చరన్ సింగ్‌ను కలుసుకునారు.

శ్రీ సింగ్ ఎస్.వి.డి. నాయకునిగా ఏకగ్రీవంగా ఎన్నికయిన తరువాత వీరుభయులు సమావేశం కావడం ఇదే ప్రథమం. శ్రీ సి. బి. గుప్తా కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. [illegible] సేపు ఉన్న తర్వాత శ్రీ గుప్తా వెళ్లిపోయారు.

ఈ ఉభయ నాయకులు చర్చించిన అంశాలేమిటో తెలుయలేదు. అయితే కమిస కార్యక్రమం, ఇతర సమస్యల పై బి.కె.డి నాయకునితో శ్రీ సింగ్ చర్చించినట్లు తెలుస్తున్నది.

అరుంబావు ఎకరాల వరకు గల కమతాల పై భూమి పన్ను రద్దును శ్రీ చరన్ సింగ్ గట్టిగా వ్యతిరేకించినట్లు తెలుస్తున్నది వృత్తిపన్ను ఉపసంహరణ, ప్రభుత్వ ట్రెజరీ నుంచి హయ్యర్ సెకెండరీ పాఠశాల ఉపాధ్యాయులకు వేతనాల చెల్లింపును కూడా ఈయన వ్యతిరేకించినట్లు తెలుస్తున్నది.

ఇది ఇలా ఉండగా ఎస్.వి.డి లోని అయిదు పక్షాల నాయకులు ఉత్తరప్రదేశ్ గవర్నర్ డాక్టర్ బి. గోపాలరెడ్డికి సంయుక్తంగా ఒక లేఖ వ్రాస్తూ, ప్రభుత్వ ఏర్పాటుకు త్వరలో శ్రీ టి.ఎన్ సింగ్‌ను ఆహ్వానించాలని కోరారు.

సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ గిరిధర్‌లాల్, బి.కె.డి నాయకుడు శ్రీ చరన్ సింగ్, జనసంఘం నాయకుడు శ్రీ మధుప్రసాద్ త్రిపాఠీ, ఎస్.ఎస్.పి. నాయకుడు శ్రీ అనంతరామ్ త్రిపాఠీ, స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ మున్నిలాల్‌లు సంతకాలు చేసిన ఈ లేఖలు నేటి మధ్యాహ్నం సంస్థా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కృష్ణానందరాయ్ గవర్నరు కార్యదర్శికి అందజేశారు.

సంయుక్త సోదాయకదళ్ బలం 257 వరకు ఉన్నట్లు శ్రీ రాయ్ చెప్పారు.

మొయినుద్దౌలా క్రికెట్ ట్రాఫీ

స్టేట్ బ్యాంకు జట్టు కైవసం

హైదరాబాద్, అక్టోబరు 11: ఇక్కడ జరుగుతున్న మొయినుద్దవుల క్రికెట్ ఫైనల్ పోటీలో స్టేట్‌బ్యాంకు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో [illegible] పరుగుల ఆధిక్యతపొందిన కారణంగా హైదరాబాద్ జట్టు పై విజయం సాధించింది.

స్టేట్‌బ్యాంకు జట్టు గత 9 ఏండ్లలో మూడుసార్లు మొయినుద్దవుల గోల్డ్‌కప్ సాధించింది.

వర్షం కారణంగా నిన్న, ఈ వేళ ఆట రద్దు అయింది.

స్టేట్‌బ్యాంకు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 246 పరుగులు చేసింది. ఆ జట్టులోని అశోక్‌జోషి 72 పరుగులకు వికెట్లు సాధించాడు. హైదరాబాద్‌జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 202 పరుగులు చేసింది.

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి శ్రీ విజయ భాస్కరరెడ్డి బహుమతులు ఇచ్చారు.

పాల్ స్కిఫిట్జర్ ఢిల్లీ ఆగమనం

అంతర్జాతీయ ద్రవ్యనిధి వినియోగంపై చర్చలకు

న్యూఢిల్లీ, అక్టోబరు 11 : భారత్‌లో సుప్రసిద్ధ పర్యటన జరిపేందుకు అంతర్జాతీయ ద్రవ్యనిధి మేనేజింగ్—డైరెక్టరు శ్రీ పియరే—పాల్‌స్కిఫిట్జర్ నేడు ఇక్కడకు వచ్చారు.

భారత ప్రభుత్వ ఆహ్వానంపై శ్రీ స్కిఫిట్జర్ ఇక్కడకు వచ్చారు. ఇతర దక్షిణ ఆసియా రాజ్యాలలో ఆయన జరుపుతున్న పర్యటనలో భారత్ సందర్శనం ఒక భాగం.

ఆర్థిక శాఖలో ఆర్థిక వ్యవహారాల విభాగం కార్యదర్శి డాక్టర్ ఐ. జి. పటేల్, శ్రీ స్కిఫిట్జర్‌కు పాలం విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు.

భారతదేశం, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రత్యేకించి చర్చించవలసిన సమస్యలేవీ లేవు. అయితే శ్రీ స్కిఫిట్జర్ ఆగమనంవల్ల, మారకంరేటు, 1972 అనంతరం కూడా బ్యాంకునిధుల వాడకానికి సంబంధించిన ప్రత్యేక సదుపాయాల పథకం కొనసాగింపు వంటి కొన్ని అంతర్జాతీయ ద్రవ్య సమస్యలపై ఒకరి అభిప్రాయాలు ఒకరు తెలుసుకునే వీలు కలుగుతుంది. గత నెలకోపే హాగన్‌లో జరిగిన అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రపంచ బ్యాంకు వార్షిక సమావేశంలో ఈ సమస్యలను గూర్చి చర్చించడం జరిగింది.

నిధుల వినియోగానికి సంబంధించిన ప్రత్యేక సదుపాయాల పథకం మొదటి మూడేళ్ల (ప్రాథమిక కాలం 1970 నుంచి 1972 వరకు) అనంతరం కూడా కొనసాగాలనీ, ఈ పథకాన్ని అభివృద్ధి పెట్టుబడితో అనుసంధానం చెయ్యాలనీ భారతదేశం కోరుతున్నది. అంతర్జాతీయ ద్రవ్యనిధి ఈ రెండు సమస్యలను పరిశీలిస్తుంది.

నిధుల వాడకానికి సంబంధించిన ప్రత్యేక సదుపాయాల పథకం భవిష్యత్తును గూర్చి చర్చించి ఇక్కడకు వచ్చారు.

ప్రాథమిక పరిశీలన 1971 సెప్టెంబరు నాటికి పూర్తి కాగలదని భావించబడుతోంది. దీనివల్ల గవర్నర్ల బోర్డు కొన్ని మార్గదర్శక సూత్రాలను సూచించడానికి వీలు కలుగుతుంది. 1972 సెప్టెంబరు మాసంలో జరిగే అంతర్జాతీయ ద్రవ్యనిధి సమావేశం ఆమోదం పొందడానికి వీలుగా పథకం తుది రూపం సంతరించుకుంటుంది.

భారతదేశం ఆర్థిక వ్యవస్థను, గత మూడు సంవత్సరాలుగా మెరుగుపడుతున్న ఆర్థిక లావాదేవీల పరిస్థితిని శ్రీ స్కిఫిట్జరు స్వయంగా పరిశీలిస్తారు.

శ్రీ స్కిఫిట్జరుతోపాటు ఆయన సతీమణి కూడా వచ్చారు. వారు అశ్వనిస్తాన్ సందర్శించి ఇక్కడకు వచ్చారు.

పరిశ్రమల యాజమాన్యంతో కార్మికులకు ప్రాతినిధ్యం

రాష్ట్రప్రభుత్వం నిర్ణయం: మంత్రి శ్రీ సంజీవరెడ్డి వెల్లడి

విజయవాడ, అక్టోబరు 11 : కార్మికులకు పరిశ్రమల యాజమాన్యంలో ప్రాతినిధ్యం వ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించిందని, కేంద్ర ఆర్థిక మంత్రికి ఆదివారం వ్రాసున్నదని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి శ్రీ జి. సంజీవరెడ్డి నేడిక్కడ వెల్లడిచేశారు.

యజమాని కార్మికుల సంబంధాల విషయంలో ప్రభుత్వ పరిశ్రమా, ప్రయివేటు పరిశ్రమా అనే భేదం కూడా ప్రభుత్వానికి లేదన్నారు.

మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రభుత్వం యజమానులను కూడా కంట్రోలులోపెట్టి శిక్షించటానికి కూడా చర్యలు తీసుకుంటోందని ఆయన వెల్లడిచేశారు. కార్మిక సంఘాలతో, కార్మికుల ప్రతినిధులతో వారు సంప్రదింపులు జరపడానికి నిరాకరించినట్లయితే అది నేరమని దాని క్రింద వారని జైలుకు పంపే హక్కు కూడా ప్రభుత్వానికి వుందని శ్రీ సంజీవరెడ్డి వివరించారు.

ఒకే పరిశ్రమకు ఒకే యూనియన్ ఆనేది కేంద్ర చట్టం సవరణ పొందితే తప్ప అమలు పరచటానికి వీలులేదని, కనిరాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఒకే పరిశ్రమకు ఒకే గుర్తింపుగల యూనియన్ అని నిర్దేశిస్తుందన్నారు.

కార్మిక సంఘాలు పోటీ పడి ఒకరిపై ఒక డబ్బు దుర్వినియోగం చేశారని అన్యాక్రాంతం చేశారని ఆరోపించుకుంటూరని ఒక్కొక్కప్పుడు ఇటువంటి ఆరోపణల కారణంగానూ పోటీ సంఘాలు స్థాపించటం కూడా జరుగుతోందని అందువల్ల ఆంధ్రప్రభుత్వం కార్మికులు తమ అభిరుచులను బట్టి ఈ కార్మిక సంఘాల లెక్కలు ఆడిట్ చేయించాలని నిర్ణయించిందని కూడా శ్రీ సంజీవరెడ్డి వెల్లడి చేశారు.

ప్రభుత్వ పరిశ్రమలో కాని, ప్రయివేటు పరిశ్రమలలో కాని జీతంలోనే వసూలుచేసే యూనియన్ లెక్కకు జమకట్టే పద్ధతిని కూడా ఆంధ్ర ప్రభుత్వం ప్రవేశపెడుతోందని ఆయన విశదం చేశారు.

స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (హైదరాబాద్ సర్కిల్) సూపర్‌వైజింగ్ ఉద్యోగుల వార్షిక మహాసభకు ఈ ఉదయం ఇక్కడ ఫిలిం చేంబరు భవనంలో శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్ర సహకార, చేనేత శాఖల మంత్రి శ్రీ ఆనగాని భగవంతరావు అధ్యక్షత వహించారు.

అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ పి. కోటయ్య రిపోర్టు సమర్పించారు.

అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎల్. వి. సుబ్రహ్మణ్యం ప్రసంగించారు. సంఘ స్థానిక కార్యదర్శి శ్రీ కె. విశ్వేశ్వరరావు వందన సమర్పణ చేశారు. సుమారు 450 మంది ప్రతినిధులు హాజరైనారు.

శ్రీ సంజీవరెడ్డి తమ ప్రసంగంలో సూపర్‌వైజింగ్ ఉద్యోగులు అధికారులు, ఉద్యోగులు అనే స్పష్టమైన నిర్వచనంలేదని ఉద్యోగులతోసాటు వారు కూడా సప్లైనన్‌కు, డిస్మిసల్‌కు గురి అవుతున్నారని, కాని ఉద్యోగుల పైన చర్య తీసుకునే సందర్భంలో వారు యజమాన్యపు ఏజంటులని అందువల్ల ఆంధ్ర ప్రభుత్వ పరిశ్రమలలో కార్మికులకు ఇచ్చినట్లే వీరికి కూడా ఇవ్వాలని ఆయన అన్నారు.

సంచిక 6 పేజీలో

శివసేన, సి. పి. ఐ. సభ్యుల ఘర్షణ

9 మందికి గాయాలు

బొంబాయి, అక్టోబరు 11: సుధ్య బొంబాయిలో తాడ్రపాడ అనే చోట శివసేన సభ్యులకు, సి. పి. ఐ. సభ్యులకు మధ్య జరిగిన దొమ్మీలో 9మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ సందర్భంగా అరెస్టులేమీ జరగలేదు.

నిన్న శివసేన జరుపుకొన్న దసరా వేడుకలతో సినిమా నటులు ఇ. యస్. జోషీ, వైజయంతిమాలలు ఒక బహిరంగసభకు హాజరై ప్రసంగించారు. శ్రీమతి వైజయంతిమాల మరాఠీలో మాట్లాడుతూ శివసేన సభ్యులకు దసరా శుభాకాంక్షలు అందచేశారు

శివసేన నాయకులు శ్రీ బాల్‌ఠాకరే ప్రసంగిస్తూ శ్రీమతి గాంధి కమ్యూనిస్టుల పైనా, ముస్లింలీగ్ పైనా ఆధారపడటంపై తీవ్ర విమర్శ చేశారు.

పారెల్ ఉప ఎన్నికలో శివసేన అభ్యర్థి వి. ఎస్. నృపదిన్ గెలు వగలరనే ఆశిస్తున్నామని ఆయన ప్రకటించారు.

బ్రహ్మాండమైన యీ బహిరంగ సభలో బాల్‌ఠాకరే ప్రసంగం ప్రారంభంకాగానే వర్షం ప్రారంభమైంది. ప్రజలు తడిసిపోతూనే ప్రసంగం విన్నారు. ఈ విధంగా బకమత్యంగా వుండటమే శివసేన ఘనత అని శ్రీ ఠాకరే అన్నారు.

మాస్కో, అక్టోబరు 11: క్యూబాలో రష్యా జలాంతర్గాముల స్థావరాన్ని నిర్మించవద్దనీ అమెరికా జనేవ చేసిన ఆరోపణలు పొరపాటే అని ప్రభుత్వ పత్రిక 'ఇజ్వెస్తియా' అందించింది.

ఆంధ్ర లారీ సంస్థతో ఒరిస్సా పోలీసులకు సంఘర్షణ

అమీన్‌సాహెబ్ పేటలో 20మంది అరెస్టు : డి.ఎస్.పి. లస్సాయి సమావేశానికి సూచన

(స్వకీయ విలేఖరి) జయనగరం అక్టో 11:

ఒక లారీ రవాణా సంస్థకు చెందిన సుమారు 20మంది వ్యక్తులను ఈ 5వ తేదీన ఒరిస్సా పోలీసులు అరెస్టు చేయడంతో ఆంధ్ర-ఒరిస్సా సరిహద్దులోని అమీన్ సాహెబ్ పేట (ఇచ్ఛాపురం తాలూకా), గ్రామీణులలో తీవ్ర ఉద్రిక్తత భయం ఏర్పడ్డాయి.

ఒక సబ్ డివిజనల్ పోలీసు అధికారి సహా కొంతమంది పోలీసు సిబ్బందిని అమీన్ సాహెబ్ పేటలో ఒక లారీ రవాణా సంస్థకు చెందిన కొంతమంది వ్యక్తులు కొట్టారని ఒరిస్సా పోలీసులు ఆరోపించారు. ఈ సందర్భంలో ఒరిస్సా పోలీసులు అరెస్టు చేసిన వ్యక్తులు ఇంకా పోలీసుల నిర్బంధంలోనే ఉన్నారు.

ఈ సంఘటన గూర్చి అందిన విశ్వసనీయ సమాచారాన్ని బట్టి ఈ దిగువ వివరాలు తెలిశాయి: అక్టోబరు 5వ తేదీన ఆంధ్ర సరిహద్దు వైపు వస్తున్న ఒక లారీ బరంపురం (ఒరిస్సా) లో ఒక పోలీసు కానిస్టేబుల్‌పై ఢీ కొట్టింది. ఆ కానిస్టేబులు గాయపడ్డాడు. భయపడి పోయిన లారీ డ్రైవరు లారీని ఆంధ్ర—ఒరిస్సా సరిహద్దులోని గిరిసోల గ్రామం వద్దకు తీసుకువచ్చి, అక్కడ దానిని విడిచిపెట్టి పారిపోయాడు. లారీని వెంబడించిన పోలీసు బృందం అక్కడకు వచ్చి చూచేసరికి, లారీలో క్లీనర్ కనిపించాడు. వారు లారీని తనిఖీ చేసిన అనంతరం అందులో ఉన్న సరుకు అమీన్ సాహెబ్ పేటలోని ఒక వ్యక్తికి చెందినదని తెలుసుకున్నారు. వెంటనే వారు అమీన్ సాహెబ్ పేట వెళ్లి లారీ డ్రైవరు ఎక్కడ ఉన్నాడని ప్రశ్నించారు. డ్రైవరు ఆచూకీ తమకు తెలియదని అక్కడి వారు చెప్పగా అతణ్ణి దాచి ఉంచారని అంటూ వారిని ఒరిస్సా పోలీసులు కొట్టారని చెప్పబడుతోంది. లారీరవాణా సంస్థకు చెందిన కొంతమంది వ్యక్తులు ఒక సబ్‌డివిజనల్ పోలీసు అధికారి సహా కొంతమంది పోలీసు సిబ్బందిని కొట్టారని కూడా ఆరోపించబడింది.

అనంతరం పోలీసులు ఆదివారం పోలీసు దళాన్నిసంప్రదించిందిగా బరంపురం పెట్రోల్ చేశారని తెలియవచ్చింది. బరంపురంనుంచి ఆదివారం పోలీసు దళం రాగానే, పోలీసులు సుమారు 20 మంది వ్యక్తులను అరెస్టు చేశారనీ, వారు ఇప్పటికీ ఒరిస్సా పోలీసుల నిర్బంధంలోనే ఉన్నారనీ విశ్వసనీయంగా తెలిసింది.

విజయనగరంలోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి ఈ సమాచారం రాగానే [illegible] భయాన్ని నివారించేందుకు, మళ్లీ [illegible] సంఘర్షణ జరగకుండా నిరోధించేందుకు అమీన్‌సాహెబ్ పేటకు సాయుధ రిజర్వు పోలీసు బృందాన్ని ఒకటి పంపారని తెలిసింది.

ఈ సంఘటన గూర్చి తక్షణం దర్యాప్తు జరిపించవలసిందని కోరుతూ శ్రీకాకుళంలోని కొంతమంది రాజకీయ నాయకులు రాష్ట్ర హోంమంత్రి శ్రీ జంగం వెంగళరావుకు టెలిగ్రామ్‌లు పంపారు.

ఈ సందర్భంలో తామ్రు ఉభయులు చర్చలు జరిపేందుకు 12వ తేదీన అమీన్ సాహెబ్‌పేటకు రావలసిందిగా గంజాం జిల్లా (ఒరిస్సా) పోలీసు సూపరింటెండెంట్‌ను ఆహ్వానించామని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ డి. వి. ఎస్. రామకృష్ణరావు నిన్న సాయంత్రం విజయనగరంలో 'ఆంధ్రపత్రిక' విలేఖరికి తెల్పారు. అమీన్‌సాహెబ్ పేటు ఆంధ్రలో ఉన్నదనీ, రోడ్డు మాత్రం ఒరిస్సాకు చెందినదనీ కూడా ఆయన చెప్పారు.

అమీన్‌సాహెబ్ పేట. ఆంధ్ర—ఒరిస్సా రాష్ట్రాల మధ్య లారీ రవాణాకు ఒక చెక్ పోస్టుగా ఉన్నది. అక్కడ లారీలు తామ్రు తెచ్చిన సరుకును దింపి ఒరిస్సాకు చెందిన లారీలకు ఎత్తుతాయి. అక్కడ ఈ దిగుమతుల ఎగుమతి నిరంతరం జరుగుతూనే ఉంటాయి. నిత్యం వందలాది లారీలు అక్కడ ఆగి, సరుకు దింపడం, ఎత్తుకొనడం చేస్తూ ఉంటాయి.

ప్రతి నగరంలోను హోమియోకళాశాల

రాష్ట్రప్రభుత్వాలకు అఖిలభారత హోమియోపతి వైద్య మహాసభ విజ్ఞప్తి

మద్రాసు, అక్టోబరు 11 : దేశంలోని ప్రతి ప్రధాన నగరంలోను సమగ్రమైన హోమియోకళాశాలను, అనుబంధశాలను త్వరలో స్థాపించాలని అఖిలభారత హోమియోపతి వైద్య మహాసభ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసింది. గత మూడు రోజులుగా జరిగిన ఈ మహాసభలు నేడు సమాప్తమైనవి.

వివిధ రాష్ట్రాలలో గ్రామీణ హోమియోపతి డిస్పెన్సరీలను ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం సంపీడ ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించాలని ఈ మహాసభ వారు విజ్ఞప్తి చేశారు.

భారత ప్రభుత్వానికి హోమియోపతి రంగంలో పూర్తి కాలపు శాశ్వత సలహాదారుని నియమించాలని కోరింది.

హోమియోపతి బోర్డులను ఏర్పాటు చేయడంలోను వాటిలో సభ్యులను నియమించడంలోను రాష్ట్ర ప్రభుత్వాలు అఖిల భారత హోమియో వైద్య సంఘాన్ని సంప్రతించాలని ఈ మహాసభ వారు కోరారు.

వివిధ రాష్ట్రాలలోని హోమియోపతి బోర్డులు అర్హతగల హోమియోపతి వైద్యుల రిజిస్ట్రేషన్, ప్రాక్టీసుల విషయంలో అంతర రాష్ట్ర గుర్తింపును అంగీకరించాలని మహాసభ తీర్మానించింది.

రాజస్థాన్, హర్యానా ప్రభుత్వాలు అఖిల భారత హోమియో వైద్య సంఘానికి చెందిన స్థానిక శాఖలకు ప్రాతినిధ్యం వుండేవిధంగా ఆ రాష్ట్రాల హోమియోపతి బోర్డులను పునర్వ్యవస్థీకరించాలని మహాసభ కోరింది.

రాజమండ్రి, హల్ద్వానీలోని హోమియో కళాశాలలను ఆంధ్రప్రదేశ్, మైసూరు ప్రభుత్వాలు గుర్తించాలని మహాసభ విజ్ఞప్తి చేసింది.

యు. పి. లో త్వరలో రాష్ట్రపతి పాలనరదు అవకాశాలపరిశీలన

గవర్నర్ గోపాలరెడ్డి ప్రకటన : రాష్ట్రపతితో సమావేశానికి నేడే ఢిల్లీ పయనం

ఆగ్రా, అక్టోబరు 11: అక్టోబరు 13వ తేదీన లక్నో తిరిగి వచ్చిన తర్వాత త్వరలోనే ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన రద్దు చేసి ప్రజాప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశాలు తాను పరిశీలించగలనని గవర్నర్ డాక్టరు గోపాలరెడ్డి నేడిక్కడ ప్రకటించారు.

డాక్టర్ గోపాలరెడ్డి పత్రికా విలేఖరులతో సమావేశంలో ఒక ప్రకటన చేస్తూ [illegible] పతి ఢిల్లీ పర్యటన సమయంలో [illegible] ప్రధానితో రాజకీయ పరిణామాలు [illegible] గురించి రాష్ట్రపతికి వివరించేందుకు తాను రేపు ఉదయం ఢిల్లీ వెడుతున్నానని అన్నారు.

రాష్ట్రప్రజలకు సేవచేయడానికి ప్రజాప్రతినిధుల మంత్రివర్గం మళ్లీ అధికారంలోనికి రావడం తమకు అత్యంత హర్షదాయకం కాగలదని ఆయన అన్నారు.

ఆంధ్ర సచిత వారపత్రిక
తేది 30-10-70
దీపావళి ప్రత్యేక సంచికగా
వెలువడుతుంది!
ఎక్కువ పేజీలు - వెల మామూలే.
[మీ కాపీలు ముందుగా మా ఏజెంటువద్ద రిజర్వు చేసుకోండి]

బీహార్ స్టేట్ లాటరీ
మా పెద్ద బహుమతులలో ఒకటి గెల్చుకొని మీ ఇబ్బందులు తొలిగించుకోండి.
తదుపరి డ్రా 25-10-1970
3 మొదటి బహుమతులు. రు. 1,50,000
3 రెండవ బహుమతులు: రు. 25,000
3 మూడవ బహుమతులు: రు. 10,000
ఒక్కొక్క సీరీస్‌కి ఒక్కొక్కటి చొప్పున గెలుపొందవచ్చును.
ఇంకా 1860 యితర బహుమతులు యివ్వబడును.
మీ ఏజంటువద్ద నేడే ఒక టిక్కట్టును కొనండి
ఏజంటు కు:—ప్రజల అవసరాలకు తగినన్ని టికెట్లు వుండేటు. మీరు శ్రద్ధవహించండి.
జాగ్రత్తగా నేనే నడతాను :
డైరెక్టర్, బీహార్ స్టేట్ లాటరీస్, పాట్నా.

చూశావా చెల్లీ-మన అమ్మ లోకాన్నంతా మన్ని కనిపెట్టి చూస్తోందని చెప్పానా! -చూడు- మనకొత్తమ్మనిబతికించింది-
చూలరాజు వాకుర బ్రహ్మవాక్కు!

STATE BANK OF INDIA
సర్వీస్ అంటే కేవలము మా మాట మాత్రమే కాదు .. అందుకే ....
కంకిపాడు
(కృష్ణా జిల్లా) యందు గల
మా సబ్ ఆఫీసును
పరిపూర్ణమైన బ్రాంచి ఆఫీసుగా
నేడు
12 అక్టోబరు 1970 తేదీన
స్థాయిని పెంచుతున్నాము
*
కె. డి. శాండిల్య
సెక్రటరీ & ట్రెజరర్
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హైదరాబాద్ సర్కిల్
*
సేవకు స్టేట్ బ్యాంక్

ఏజెంట్లు కావలెను (అన్ని చోట్ల)

ఇంటనుండి పనిచేసే (పూర్తి లేక పార్ట్‌టైమ్) మీ ఆదాయాన్ని వృద్ధి పరచుకోండి. జపాన్ ఆరు. చీరలు, టెరిలిన్, సూటింగుల్, రెడీమేడ్ దుస్తులు, నైలాన్‌సాక్స్, టైలకు ఆర్డర్లు పొంది, వెంటనే రు.750/—లేక వీటి కమిషన్ సంపాదించండి. మీకు అనుభవము లేక పెద్ద పెట్టుబడి అక్కరలేదు. మీకు అన్ని సన్నాహాలు చేస్తూ విలువైన సహాయంకూడ చేస్తాం. వెంటనే ప్రారంభించండి. సులభంగా విజయం సాధించండి ఆదృష్టం, ఆనందం, భద్రత పొందండి. మీ ఏజెన్సీ రిజర్వుచేసికొనుటకు ఇదే తరుణం. మా అడ్రసు సరిగా గుర్తించి ఉచిత షరతులకు, సాంపిల్సుకు వేడ్రాయండి.

HIND AGENCIES (A.P.) KOLHAPUR ROAD, DELHI-7

లాటరీ టిక్కెట్లు

మైసూరు మొదటి బహుమతి రు. 10,00 000

15 మైసూరు టిక్కెట్లు ఒకసెట్టు రు. 15/— పోస్టేజి ఉచితం.
ఒక టిక్కెట్టు విలువ రు. 1/— పోస్టేజి అదనం.
మా వద్ద అన్ని రాష్ట్రముల లాటరీటిక్కెట్లు లభించును.
అన్ని రాష్ట్రముల 20 టిక్కెట్ల సెట్టు ఒకటికి రు. 20/—పోస్టేజి ఉచితం.
ఎం. ఒ/పోస్టల్ ఆర్డర్ పంపండి.
అన్ని రాష్ట్రముల లాటరీ టిక్కెట్లకు అధికారంపొందిన డీలర్లు

PRAMILA AGENCY,
All State's Authorised Lottery Dealers
4 Kuppu Muthu Mudali St., Triplicane, Madras-5

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదార్లు మరియు భవనములశాఖ

సవరణ

చిట్ టెండరు నోటీసు నెం. 25694/డి3/60 తేది 11—9—70కు సవరణ. పనియొక్క పేరు ఈ క్రింది విధముగా మార్చడమైనది.

వరుస నెం.	పనిపేరు	ధరావత్తు సొమ్ము	ఎవరి ఖాతాకు జమ కట్టవలసినది	టెండరు షెడ్యూలు ఖరీదు	పని పూర్తి చేయు కాలము
	విజయవాడ—విశాఖపట్నం రోడ్డు కి.మీ. 176—00 నుండి 188—00 కి.మీ వరకు కేరేజివే వెడల్పుచేయుటకు (మైలు 377/1 నుండి 384/6మద్రాసు—కలకత్తారోడ్డు)	రూ. 13,200	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (రహదార్లు మరియు భవనములశాఖ) రాజమహేంద్రవరము	రూ—పై 51—50 (అమ్మకపు పన్నుతోసహా)	ఒక సం వత్సరము.

(1) టెండరు తీసుకొను కాలము తేది 16—10—70 నుండి 27—10—70 వరకు పొడిగించడమైనది
(2) టెండర షెడ్యూల్కు ధరభాస్తులు తీసుకొను తేది 3—10—70 నుండి 20—10—70 వరకు పొడిగించడమైనది
(3) టెండరు షెడ్యూళ్లు ఆఫీసు పనిచేయు కాలములో తేది 21—10—70నుండి 26—10—70 వరకు యివ్వబడును
(4) ఇతర నిబంధనలు మొదటి చిట్ టెండరు నోటీసు నెం. 25694/డి3/60 తేది 11—9—70కు ఏ విధమైన మార్పులేదు.

(సం.) సయ్యద్ బాద్షా మొహియుద్దీన్
సూపరింటెండింగు ఇంజనీరు (ఆర్.&బి.)
కాకినాడ సర్కిలు, కాకినాడ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్‌శక్తి సంస్థ

టెండరు నోటీసు

Proceedings No SE/LS/DCO/Sol/D III 912gl/70 dt 30-9-70

దిగువ సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజక్టుకు సంబంధించిన ఈ దిగువ నుదహరించిన పనులకుగాను, సీలువేసిన టెండర్లు రిజిష్టరు చేయబడినటువంటి కంట్రాక్టర్ల నుండి, డామ్ కన్‌స్ట్రక్షన్ సర్కిలు సూపరింటెండింగ్ ఇంజనీరు మోతుగూడెం పోస్టు (వయా) సీలేరు, వైజాగ్‌జిల్లా గారికి 3—11—70 తేదీ సాయంకాలం గం. 3—00 లోగా అందునట్లుగా పంపగోరడమైనది.

వ. నెం.	పని యొక్క వివరములు	టెండరు షెడ్యూళ్ళు మొత్తము	టెండరు షెడ్యూళ్ళు ఖరీదు	టెండరు షెడ్యూళ్ళు పని పూర్తి కొరకు గడువు	టెండరు షెడ్యూళ్ళు అమ్మకపు తేదీ	టెండరు షెడ్యూళ్ళు విడుదల చేయు తేదీలు	టెండరు తీసికొనుటకు ఆఖరు తేది.	కంట్రాక్టు విలువ
1.	సిమ్మెంటు నర్సీపట్నం రోడ్డు రైల్వేస్టేషను వద్ద నుండి, దిగువసీలేరుడాంకరాయి చేర్చుటకుగాను. 1000 టన్నులు.	రు. 70,000/—	రు. 1,750/—	రు. 5—15	1½ నెలలు (45 రోజులు)	31—10—1970	20—10—70నుండి 2—11—1970	3—11—1970	3—11—1970	రు.
2.	సిమ్మెంటు నర్సీపట్నం రోడ్డు రైల్వే స్టేషను వద్దనుండి, దిగువసీలేరు వరకుపాపుస్ క్యాంపునకు (వయా) మోతుగూడెం చేర్చుటకుగాను. 2,500 టన్నులు.	రు.2,01,400/—	రు. 5,100/—	రు. 5—15	3 నెలలు (90 రోజులు)	31—10—1970	20—10—70నుండి 2—11—1970	3—11—1970	3—11—1970	రు.

టెండరు తేది 3—11—1970 మధ్యాహ్నము గం. 4—00ల నుండి పోజరుకాబడిన టెండరుదార్లు లేక వారి అనుమతి పొందిన ఏజంట్ల సమక్షమున తెరువబడును.

టెండర షెడ్యూలు, స్పెసిఫికేషన్లు ఆయా తేదీలయందు డామ్ కన్‌స్ట్రక్షను సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయము నుండి, పనిచేయు దినములలో లిఖిత పూర్వకమైన దరఖాస్తు ఇచ్చి పొందవచ్చును.

టెండరు స్పెసిఫికేషను ఖరీదు నర్సీపట్నం స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా లో చెల్లించబడునట్లుగా దిగువ సీలేరు ప్రాజెక్టు ఎకౌంటంట్సు ఆఫీసరుగారి పేర డిమాండు డ్రాఫ్టు తీసికొని, టెండరు షెడ్యూలుకొరకు పంపే దరఖాస్తులో జతపరిచి పంపవలెను. లేదా దిగువ సీలేరు ప్రాజెక్టు ఎకౌంటంట్సు ఆఫీసరుగారి కార్యాలయము, మోతుగూడెంలో టెండరు షెడ్యూల్సు ఖరీదు నగదు రూపములో చెల్లించి, ఆ నగదు రసీదును దరఖాస్తులో జతపరిచి పంపవలెను.

టెండరు స్పెసిఫికేషను కొరకు పంపించు దరఖాస్తులు, పై నుదహరించిన తేదీలోగా డిమాండు డ్రాఫ్టు కాని, డబ్బు చెల్లించిన రసీదుకాని, జతపరిచి పంపని పక్షమున అట్టి దరఖాస్తులు స్వీకరించబడవు. టెండరు షెడ్యూలు ఖరీదు నిమిత్తము మనియార్డరులు కాని, చెక్కులు కాని అంగీకరించబడవు.

ఒకదఫా చెల్లించిన టెండరు షెడ్యూల్సు ఖరీదు ఎట్టి పరిస్థితులలోను తిరిగి చెల్లింపబడదు. టెండరు షెడ్యూల్సు పోస్టు ద్వారా పంపమని అడిగిన సందర్భములో టెండరు షెడ్యూల్సు దరఖాస్తుదారులకు సకాలములో అందనివో, దానికి డిపార్టుమెంటు బాధ్యతకాదు.

ఇంకను ఎట్టి వివరములు కావలసినను, సూపరింటెండింగు ఇంజనీరు, డామ్ కన్‌స్ట్రక్షను సర్కిలు, దిగువ సీలేరు, మోతుగూడెం (వయా) సీలేరు, విశాఖపట్నం జిల్లా వారి కార్యాలయము నుండి, పని చేయు వేళలో పొందవచ్చును.

సూపరింటెండింగు ఇంజనీయర్,
డామ్ కన్‌స్ట్రక్షన్ సర్కిలు,
దిగువ సీలేరు ప్రాజెక్టు,
మోతుగూడెం.

1970-71 లో మీ అదృష్టము

మీరు ఒక పోస్టుకార్డుమీద మీ పుష్పము పేరునైనా వ్రాసి, మీ అడ్రసు తెలుపండి. రేపు మీకు రాబోవు పన్నెండు నెలల్లో జరుగు ముఖ్య సంఘటనలు అనగా వ్యాపారంలో లాభనష్టాలు, పత్రికలలో ప్రమోషన్ & ట్రాన్సఫరు, పిల్లల జననం, వివాహం, ఆనందోత్సాహాలు మరియు చెడు నక్షత్రాలకు శాంతిచేసుకొనే విధానము మరు. 1—25 లకే పంపెదము. పోస్టేజీ అదనం. ఒకదఫా చూచిన తృప్తిచెందగలరు.

Pt. DEVDUTT SHASTRI
RAJ JYOTSHI (A P M)
P.B. 86, SULTAN BAZAR CITY.

లాటరీ టిక్కెట్లు

ఈ నెలలో డ్రాలు
హర్యానా డ్రా: 14—10—70 ఫస్టుప్రైజు 12½ లక్షలు
ఉత్తరప్రదేశ్ డ్రా: 16—10—70 ఫస్టుప్రైజు—6 లక్షలు
మైసూరు డ్రా: 18—10—70 ఫస్టు ప్రైజు 10 లక్షలు సెకండుప్రైజు 5 లక్షలు
మధ్యప్రదేశ్ డ్రా 21—10—70
జమ్ముకాశ్మీరు డ్రా:23—10—70
పేరూర్ డ్రా 25—10—70
తమిళనాడు డ్రా 25—10—70
ఒరిస్సా డ్రా 27—10—70
పంజాబ్ డ్రా 28—10—70
ఢిల్లీ డ్రా: 29—10—70
ఆంధ్రప్రదేశ్ డ్రా 15—11—70

అనిరాష్ట్రముల లాటరీటిక్కెట్లు కలవు. హర్యానా 1 టిక్కెట్టు 2 రూపాయలు. మిగతా అన్ని రాష్ట్రముల టిక్కెట్టు ఒక్కొక్కటి రు.1—00 మాత్రమే. ఆర్డినరీ పోస్టులో 0—30పైసలు. రిజిస్టరు పోస్టులో 1—25పైసలు అదనం. 20 టిక్కెట్లుపైన కొన్నవారికి రిజిస్టరువార్తి ఫ్రీ. ఎం. ఒ. మాత్రమే పంపవలయును.

రావు ఏజన్సీస్,
శ్రీనివాస కూల్ డ్రింక్సు
ఏలూరు రోడ్ సెంటరు, విజయవాడ—2

రు. 10/ పంతువ్వాయిదాపై చెల్లించి స్టాండర్డ్-70 [జపాన్ మాడల్] ఆల్ వర్కర్డ్

3 బ్యాండ్స్, 7 ట్రాన్సిస్టర్స్, డబుల్ పీకర్ నైట్ లాంప్సు గల ట్రాన్సిస్టర్ మా వంటి గ్రహించండి. జి ఆర్డర్ పంపండి.

GLOBE AGENCIES (A.M)
P. B. 1153, Delhi.

EDUCATIONAL

Account Test (Andhra Pradesh) Special & Departmental Tests. Postal Tuition Offered-Previous Years' Questions/Answers Also Available. Prospectus Free. Apply: Account Test Institute, Egmore; Madras-8.

మైసూరు ప్రభుత్వము

స్టోర్సు కొనుగోలు శాఖ

నోటీసు

టెక్నికల్ నెం:P12/193పెప్టెంబరు70 ఎనామలు, జీవులు, మోటారు సైకిళ్లకు "ఎ.టి. బ్యాటరీలు" సప్లయి చేయుటకై 21 అక్టోబరు 1970 తేది సా॥ 4 గంటలవరకు సీల్డు టెండర్లు డైరెక్టర్, స్టోర్స్ పర్చేస్ డిపార్టుమెంటు వారిచే అందుకొనబడును టెండర్లు పెట్టదలచినవారు దరఖాస్తుచేసి, డైరెక్టర్, స్టోర్స్ పర్చేస్ డిపార్టుమెంటు వారినుండి టెండర్లు దాఖలు చేయుటకు అవసరమైన టెండరు ఫారము లు పొందవచ్చును. టెండరు దరఖాస్తు లతోరూపంగా రు. 8 (ఎనిమిది రూపాయలు మాత్రము) పంపవలెను. ఈ డబ్బు టెండరు ఫారముల సెటు ఒకటికి నిర్ణయించబడిన ఖరీదు. ఇది తిరుగు జారదు. టెండరు ఫారములు తేది 19—10—1970 మ॥ 2 గంటల వరకు విక్రయింపబడును.

చెక్కులు పోస్టేజీపంపులు టెండరు ఫారము ఖరీదుక్రింద అంగీకరింపబడవు మరియు ఫారము సి.పి.పి.గా పంపబడవు.

బి ఆర్. రంగస్వామయ్య
ఫార్ డైరెక్టర్,
స్టోర్స్ పర్చేస్ డిపార్టుమెంట్.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ. 7.00 మ.1.50.సా.7.00ఆంగ్లంలో వార్తలు: ఉ. 6.40. 8.15 మ. 1.30, సా. 6.00 రా. 9.00, 10.30.

మంగళవారం, అక్టోబరు 13

హైదరాబాద్ -ఎ

405.4 మీ

ఉ. 6.25 వందేమాతరం 6.30 భక్తి రంజని 7.15 ఆమరవాణి 7.30 విజయ వాడవెళ 7.45 సంకీర్తనం మ 11.45 ఉన్నత పాఠశాలలకు 12.05 చిత్రసీమ 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 వనితావాణి 1.40 చిత్రసీమ 2.00 లలిత సంగీతం

సా. 5.55 ప్రసార విశేషాలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 వ్యవసాయదారులకు 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.15 వెలుగుబాట 7.30 టి. టి. సీత 8.00 పరిచయపత్రం 8.30 మీరుకోరినపాటలు 9.15 కాశ్మీర దేశము 9.30 హరికథ 10.30 జనగణమన

హైదరాబాద్ -బి

కడప 333 3 మీ
విశాఖపట్నం 322.6 మీ
సా 5 55 నుండి రా. 10,35 వరకు

217.4 మీ

ఉ. 6.30 వందేమాతరం 6.45 సుగం సంగీత్ 7.00 అజామత్ హుసేన్ ఖాన్ మ. 2.00 శాస్త్రీయ సంగీత్ 2.20 శాస్త్రీయ సంగీత్

రా. 7.00 యువభారతి 8.15 వేణువు 9.00 చిత్రవట్‌సే 10.30 జనగణమన.

విజయవాడ

357.1 మీ

ఉ.6.00వందేమాతరం 6.10 భక్తిరంజని 6.45 సూక్తిముక్తావళి 7.15 అమరవాణి 7.30 వాద్యబృందం 7.45 సంగీత శిక్షణ 8.30 ఈమని శంకరశాస్త్రి—వీణ

మ. 11.45 ఉన్నత పాఠశాలలకు 12.05 చిత్రతరంగిణి 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 వనితావాణి 1.40 చదివింపులు

సా. 5.30 ఈమని శంకరశాస్త్రి—వీణ 5.55 సాంకేతికవికటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 పురాణ కాలక్షేపం 6.30 లలిత 7.15 సంగీతమాలిక 7.45 యువ భారతి 9.15 భాగవత్ భారతి 9.30 శ్రీ కృష్ణ రాయబారం 10.35 జనగణమన.

మద్రాసు-ఎ

416.7 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.35 అరుల్ వాక్కు 6.45 సంగీతామృతం 8.00 వాద్య సంగీతం 8.45 శోభన కోరిన పాటలు 9.15 వాద్యసంగీతం 9.30 ఎస్. ఎస్. కృష్ణ స్వామి అయ్యంగార్

మ. 11.55 మావిలిసెయిదిగళ్ 12.00 వీణ 12.30 వి. పార సారథి 1.30 చిత్ర గానం 1.40 కార్యక్రమాలు

సా. 5.30 సంగీత పాఠం 6.15 కార్యక్రమ వివరణ 6.30 వాద్య సంగీతం 6.45 చిత్రగానం 8.15 వి. పార్థసారథి 9.15 మధురై ఎన్ కృష్ణ 5 10.30 ఎస్. ఇ. సుబ్రహ్మణ్యం 11.00 జనగణమన.

—:o:—

కేరళ నక్సలైట్ల నాయకుల అరెస్టు

తిరూర్, అక్టోబరు 11 : మంతవడి మూపుట్టపుజలలో జరిగినదోపిడీలలోనూ అనేక నక్సలైట్లు వేరాలలో దోషిగా పేర్కొనబడి, పోలీసులు వెతుకుతున్న కేరళ నక్సలైటునాయకుడు అంబడి శంకరన్ కుట్టి నీనన్‌ను నిన్న యిచ్చట ఆయన నివాస గృహంలో పోలీసులు అరెస్టు చేశారు.

జిల్లా పోలీసు అధికారులు ఆయనను ప్రశ్నలు వేస్తున్నట్లు తెలుస్తున్నది.

జీవిత భీమా వ్యాపార అభివృద్ధి అవకాశాలు

ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు సాహిని వివరణ

విజయవాడ, అక్టోబరు 11 : జీవితభీమా సంస్థలో డెవలప్‌మెంటు అధికారులకు అవసరమైన అదనపు సౌకర్యాలు సంస్థపాలకులకు తెలియక పోలేదని పాలసీ మొత్తాలు తగ్గకుండా పాలసీ సంఖ్యను పెంచగలిగినప్పుడు అదనపు సౌకర్యాలు తప్పక అభివృద్ధిచేయగలవని జీవితభీమాసంస్థ సెంట్రల్ లక్నీలు (బాంబాయి) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అభివృద్ధి) శ్రీ ఎం.వి. సాహిని యిక్కడ ప్రకటించారు.

2వ తేది సాయంత్రం హోటల్ పనోరమలో శ్రీ సాహిని గుంటూరుజిల్లా డెవలప్‌మెంటు ఆఫీసర్ల సభలో ప్రసంగించారు.

జోనల్ మేనేజరు శ్రీ ఆర్. జి. ప్రధాన్ డివిజనల్ మేనేజరు శ్రీ ఎం. రామారావు కూడా హాజరైనారు.

తరువాత శ్రీ సాహిని ఏజంట్లు సమావేశంలో ప్రసంగించారు. గుంటూరు జిల్లాలో ఏజంట్లు వేరువేరుగా పనిచేయడం సమస్యలు సృష్టించారు.

ఈ సందర్భంలో ఏజంట్లు డెవలప్‌మెంటు ఆఫీసు ఉద్యోగుల తరఫున హైదరాబాద్ పర్యటనలో శ్రీ కె. మాధవరావు 350 రూపాయలు విరాళం పంపుతున్నట్లు ప్రకటించబడింది.

గుంటూరుజిల్లా ఏజంట్ల తరఫున శ్రీయుతులు పుత్రవుపూడి సుబ్బయ్య, త్రిపురనేని అప్పన్న ఉద్యోగుల నిధి వి. కృష్ణ, తాడేపల్లి అప్పన్నరావుగారలు పెనుగంచిప్రోలు సమర్పించారు. కార్యాలయ ఉద్యోగుల డెవలప్‌మెంటు ఆఫీసర్ల రియాయితీకం అప్పుడు ఏజంట్లపిల్లలకు అవకాశం యివ్వాలని కోరారు. 60 సంవత్సరాలు దాటిన ఏజంట్లకు ప్రతియేటా యింతవ్యాపారం కనీసం చేయాలనే నిబంధన తొలగించాలని, కనీసం 10 సంవత్సరాలు ఏజంట్లుగావుండి 5 లక్షల వ్యాపారం అవులలో వున్న ఏజంట్లకు గృహనిర్మాణానికి 5 వేల రూపాయలు రుణం యివ్వాలని యింకా అనేక కోర్కెలు ఆ వెనుమరాడంలో పేర్కొన్నారు.

శ్రీ సాహిని డెవలప్‌మెంటు ఆఫీసర్ల సమావేశంలో ప్రసంగిస్తూ, 1957లో సగటు పాలసీ మొత్తం 3వేలుండేదనీ, 1967లో 7వేల పిల్లలకు పెరిగిందన్నారు. అయితే ఈ కేవలం సిబ్బందిక్రమపరిణామ మాత్రమే జరిగిందని అనుకోకూడదని ప్రత్యేకించి కూడ కారణమని అన్నారు.

పాలసీమొత్తం పెరిగిన ఒక్కొక్క డెవలప్‌మెంటు అధికారి పాలసీలు సగటు పాలసీ సంఖ్య 225 నుండి 184కు తగ్గాయన్నారు. ముఖ్యమైన కారణం దీనికి తొలుతయితే పనిచేస్తున్నారు. ప్రస్తుతం ప్రజలలో మార్పు వచ్చిందనీ మాత్రమే జీవితభీమా చేశారన్నారు.

వర్షబాధితులకు సహాయం

విజయవాడ, అక్టోబరు 11: హైదరాబాద్ వరదాధితులకు విజయవాడ జీవితభీమా సంస్థ ఏజంట్లు, డెవలప్‌మెంటు అధికారులు సిబ్బంది తరఫున శ్రీ కె. మాధవరావు రు. 350 విరాళం పంపారు.

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి వారిభార్య తూర్పు ఐరోపా దేశాలలో పర్యటించి గత గురువారం న్యూఢిల్లీకి తిరిగి వచ్చినప్పుడు వారికి పాలం విమానాశ్రయంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రభృతులు స్వాగతం చెప్పారు.

ఆకాశవాణి పాక్షిక వైఖరి

విజయవాడ పట్టణ యువజన కాంగ్రెస్ నిరసన ప్రదర్శనం

విజయవాడ, అక్టోబర్ 11 : అఖిలభారత కాంగ్రెసు (సంస్థ) కమిటీ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నాదెళ భాస్కరరావు నాయకత్వాన విజయవాడ పట్టణ యువజన కాంగ్రెసు సభ్యులు వార్తా ప్రసారంలో అఖిలిండియా రేడియోవారు ప్రదర్శిస్తున్న పాక్షిక వైఖరికి నిరసనగా ప్రదర్శన చేశారు.

ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొనేదాకా వార్తాప్రసారాలను బహిష్కరించవలసిందిగా రేడియో వినియోగదారులకు వారు విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ విధానానికి నిరసనగా వారు ఈ రోజు ఉదయం యిక్కడ కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యాలయముందు ఒక రేడియోను తగులబెట్టారు.

చైనా, పాకిస్తాన్ దుండగులలాగా మనకు ఇందిరాగాంధి, బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వాలు పట్టుకున్నాయని, బూ రెంటినీ వెంటనే వదలించుకోవాలని శ్రీ భాస్కరరావు ఉద్బోధించారు. పట్టణ యువజన సంఘానికి శ్రీయుతులు ఎస్. రామకృష్ణ (అధ్యక్షులు), ఎస్. అప్పారావురెడ్డి ఎం. ఆనందరావు (ఉపాధ్యక్షులు), ఎస్. శివరామప్రసాద్ (ప్రధాన కార్యదర్శి), జి. రామ్‌బాబు, కె.వి. ప్రసాద్ (అరసైజింగ్ కార్యదర్శులు), ఎ. బిషన్‌చంద్ర పాల్ (కోశాధికారి)గా ఎన్నుకోబడ్డారు.

—:o:—

జురుపరంలో గాంధీజీ జయంతి

జురుపరం, అక్టోబరు11 : కృష్ణా జిల్లా జురుపరం సమితి అప్పర్ ప్రైమరీ పాఠశాలలో అక్టోబరు 2వ తేదీన గాంధిజయంతి ఉత్సవము జరుపబడింది. ఉపాధ్యాయవృద్ధులు మాజీ పంచాయితీ అధ్యక్షులు శ్రీ జురుపరపు సత్యనారాయణ జాతీయపతాకము ఎగురవేశారు. పిల్లలు ఉపాధ్యాయుల ఉత్సాహముతో కార్యక్రమములో పాల్గొన్నారు.

రాష్ట్రంలో పెక్కుచోట్ల ట్యూబెక్టమీ శిబిరాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, అక్టోబరు 11: ఇక్కడకుపుమి పంలోని పల్లపాడులో పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రానికి అభిముఖంగా ప్రాంతీయ కుటుంబ నియంత్రణ శిక్షణ కేంద్రం భవనానికి ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. పరసీ రావు నిన్న సాయంత్రం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంలో జరగిన సభకు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎం. నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

శ్రీ పరసింగరావు మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ గూర్చి విశేష ప్రచారంజరగాలి అన్నారు. కుటుంబ నియంత్రణకు ఆపరేషన్ చేయించుకున్నవారు కొంతమంది స్థిర్యాదు చేయడంకర్దని, అయితే యీ విషయంలో ఆపరగల్గిన పరిశోధన జరగలేదేమోనపిస్తుందని ఉపముఖ్యమంత్రి వివరించారు. శస్త్రచికిత్స అవసరం లేకుండా యువకులు తాత్కాలికంగా కుటుంబ నియంత్రణ పాటించేందుకు ఉత్తమ పద్ధతులు నవలంభించడానికి పరిశోధనలు జరగాలని శ్రీ పరసింగరావు వివరించారు.

అంతకుముందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి. సుపంతో స్వాగతం చెప్పారు. శ్రీ జి. నాగేశ్వరరావు వందన సమర్పణ చేశారు. ఈ భవన నిర్మాణానికి రు 6.68 లక్షల ఖర్చు కాగలదు.

కైకలూరులో

కైకలూరు, అక్టోబరు 11 : కృష్ణా జిల్లా కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ట్యూబెక్టమీ శిబిరాన్ని యిటీవల ప్రారంభించి నప్పటి నుండి యిప్పటికి 100 ట్యూబెక్టమీ చికిత్సలు విజయవంతంగా చేశారు. శిబిర ఆఫీసరు ఛార్జి డా: ఎన్. వి. కె. సత్యనారాయణమూర్తి వారుకర్తృత్వంలో డా: పద్మినాదేవి, డా: కె. యస్. ఎన్. బెనర్జీ ఈ శస్త్రచికిత్సలు జరుపుతున్నారు.

80 పడకలతో మూడు వార్డులతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో 100 శస్త్ర చికిత్సలు చేయగా 45 మందిని అప్పుడే యింటికి పంపారు. ప్రస్తుతం 53 మంది ఉన్నారు.

శస్త్ర చికిత్స పొందిన ప్రతి స్త్రీని పంపే సందర్భంలో రు 15లు రొక్కం, చీర, పసుపు కుంకుమ, పండులు యిచ్చి పంపుతున్నారు. శిబిరంలో వున్నప్పుడు మందులు, రోగి పథ్యంగా కర్చుకు వారికి భోజనం, పిల్లలకు పాలవగైరా ఉచితంగా సరఫరా చేస్తున్నారు.

ఈ శిబిరానికి కావలసిన కేమెరాను తీతిరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రము మెడికల్ ఆఫీసరు డా: కె. వి. నాగేంద్రబాబు, కుటుంబ నియంత్రణఅధికారి డా:పి.వెంకటేశ్వర్లు, కుర్రపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డా: కె ఎస్ బెనర్జీ వారి వారి ప్రాంతములనుండి స్త్రీలను పంపుతున్నారు. రోజు రోజుకు సమర్థిక శస్త్రచికిత్సల సంఖ్య పెరుగుతున్నది.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా: యల్ చంద్రశేఖరరావు అధ్యక్షతన నిర్వహిస్తున్న ఈ శిబిరాన్ని తరచు జిల్లా డిప్యూటీ వైద్య,ఆరోగ్య కుటుంబ నియంత్రణ అధికారి డా: యస్ పి యస్ ఆర్ కె జానకిరావు రాజ సందర్శించి తగిన సూచనలిస్తున్నారు.

కైకలూరు సమితి అధ్యక్షులు శ్రీఅంబటి వెంకట నరసింహరాజు బి డి ఒ శ్రీ ఎ పట్టాభి నారాయణరాజు శిబిరాన్ని సందర్శించి శస్త్రచికిత్సలు చేయించుకొనిన వారిని పరామర్శించి ఉత్సాహ ప్రోత్సాహాలను యిస్తున్నారు. సమితి మేనేజరు శ్రీయుత్ జ్ఞానగుండారెడ్డి సమితి సిబ్బంది తదితరులు సహకరిస్తున్నారు.

ఈ శిబిరాన్ని కొనసాగిస్తూ ఏర్పాటు చేయగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసి తోడ్పడుతున్నారు.

కోట ఉరట్లలో

కోట ఉరట్ల, అక్టోబరు 11: కుటుంబ నియంత్రణ పక్షోత్సవములో కోటఉరట్ల పంచాయితీ సమితి పరిధిలో కోటఉరట్ల, నాగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రములకు వైద్య అధికారులు శ్రీ పి.వి. కృష్ణారావు, శ్రీ ఎస్. నారాయణరాజు వివిధ గ్రామాలలో 155 వేక్టమీ ఆపరేషన్లు చేశారు. డాక్టర్ వి. లీలావరం 60 లాపు చేశారు.

రాజమండ్రిలో

రాజమండ్రి, అక్టోబరు 11: ఇప్పటి లూథరన్ మిషను ఆసుపత్రిలో 1000 మందికి ట్యూబెక్టమీ శస్త్రచికిత్సలు చేయుటకుగాను కుటుంబ నియంత్రణ విభాగమువద్ద ఆర్థర్య మువ, ఒక శిబిరము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రవాణాశాఖామంత్రి డాక్టర్ ఎం. ఎల్. లక్ష్మీ నరసయ్య ప్రారంభం చేశారు.

ఈ సందర్భంలో సమావేశానికి జిల్లా కలెక్టరు శ్రీ లింగం మాల కొండయ్య అధ్యక్షత వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంటు డాక్టర్ కె. ఎస్. హిరామ్సు స్వాగతం చెప్పారు.

మంత్రి తమ ప్రసంగంలో అధ్యాత్మికచింతనతో బ్రహ్మచర్యమును ఆరాధించిన గాంధిజీ జన్మదినోత్సవం నాడు సామాన్య మానవులకు సంతానలంపటం శక్తి మించి పెరగకుండా ఉపయోగపడే యీ శిబిర ప్రారంభం చేయటం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు ఖచితంగా తమ జపాను పర్యటనానుభవం వివరించి అక్కడ స్వచ్ఛందంగా ప్రజలు కుటుంబ నియంత్రణ పాటించి పుష్కల జనాభా సమస్యతో కష్టించి పనిచేసి దేశాన్ని ఎంతగా అభివృద్ధి చేశారో వివరించారు.

జిల్లా వైద్యాధికారి డాక్టర్ జేశయు శిబిర కార్యాలయము వివరించారు. గత 5 నెలల్లో 2200 శస్త్ర చికిత్సలు యీ ఆసుపత్రిలో జరిగాయని డాక్టర్ హిరామ్సు వెల్లడించారు.

చింతలపూడిలో

చింతలపూడి అక్టోబరు 11: పశ్చిమగోదావరిజిల్లా చింతలపూడిలో ట్యూబెక్టమీ శిబిరానికి జిల్లా కలెక్టరు యిటీవల ప్రారంభోత్సవం జరిపారు.

ఆపార వసతి సదుపాయాలు ఉచితంగా ఏర్పాటు చేస్తున్నారు. నాలుగు వందలకు పైగా ట్యూబెక్టమీ శస్త్రచికిత్సలు యీ శిబిరంలో జరుగుగలవని వైద్య అధికారి ఆశాభావం వ్యక్తపరచారు.

మాచెర్లలో

గుంటూరు, అక్టోబరు 11: మాచెర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ట్యూబెక్టమీ శిబిరాన్ని 16వ తేదీన ఏర్పాటు చేశారు. ఈ శిబిరం సెప్టెంబరు, అక్టోబరులో ఉంటుంది. 500 ట్యూబెక్టమీ చికిత్సలు యీ మాసి సంకల్పించారు.

గుంటూరు తెనాలి, రేపల్లె, బాపట్ల, మంగళగిరి, నర్సారావుపేట మాచెర్లలో కూడా ట్యూబెక్టమీ శిబిరాలు ఉన్నాయి.

ఒంగోలులో

ఒంగోలు, అక్టోబరు 11: ఒంగోలు సి.ఎం. ఆసుపత్రిలో నిర్వహించిన ట్యూబెక్టమీ శిబిరంలో 500 శస్త్ర చికిత్సలు డా: ఎ. ఆర్. మిదాక్ ప్రత్యక్ష పర్యవేక్షణ క్రింద జరిపారు.

శిబిరం విజయవంతంగా నిర్వహించడానికి మీ విజయసారథి మిదాన్ అవసరమైన సహకారాన్ని అందించారు. బీదప్రజలకు, వారి పిల్లలకు పిరిలు, దుస్తులు ఉచితంగా యిచ్చారు. చికిత్స చేయించుకున్నవారు పిల్లలకు, వారికి సేవ చేయడానికి ఉన్నవారికి ఖచితంగా భోజనం సదుపాయం ఏర్పాటు చేశారు. కిరాణా చేయించుకున్నవారికి రు 15లు కూడ యిచ్చారు.

ఆదివారం రెండవ ట్యూబెక్టమీ శిబిరం నిర్వహించారు.

బుట్టాయగూడెంలో

ఏలూరు, అక్టోబరు 1 బుట్టాయగూడెం గిరిజన సంక్షేమ సమితి వారిచే, స్థానిక ప్రాథమికారోగ్య కేంద్రం నందు నిర్వహించబడిన కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సా శిబిరంలో 21 స్త్రీల శస్త్రచికిత్సలు, 9 పురుషుల శస్త్రచికిత్సలు జరిపబడ్డాయి. ఈ శస్త

వరంగల్లు జిలాలో నీటివసరులు

పరిషత్ స్థాయీ సంఘాలచే నిధుల కేటాయింపు

వరంగల్, అక్టోబరు 11 : ఒకటిమించి ఆరువరకుగల వరంగల్ జిల్లా పరిషత్తు స్థాయి సంఘాలు జిల్లా కలెక్టరు శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ అధ్యక్షతన సమావేశం అయినారు.

ఇష్టమైన జేషన్ గ్రాంట్లు కోసం రు.10,000 గ్రామీణ ప్రాంతాల్లో పంచనీటి సౌకర్యాల కొరకు రు. 75,000 వేర్వేరు నీటిపారుదల పథకాలకోసం రు. 2,60,000 లు తోడోయిన లేక చెడిపోయిన నీటి వనరుల మరమ్మతులకు రు. 1,75,000 మంజూరు చేస్తూ అభివృద్ధి పనుల సంఘం తీర్మానించారు.

జిల్లా పరిషత్తు సాధారణ నిధులనుండి 3 శాతం డబ్బురు. 91,090 లను గిరిజన సంక్షేమంకోసం కేటాయిస్తూ తీర్మానించారు.

జిల్లాలో పారిజన సంక్షేమం నిమిత్తం రు. 2,40,000 నిమ్నకులాల విద్యావసరాల కోసం రు. 6500 లను కూడ స్థాయిసంఘం మంజూరు చేసింది.

మహిళా, శిశు సంక్షేమంకోసం రు.87694 లను మంజూరు చేశారు. (వ్యవ.)

—:o:—

ఏలూరులో గాంధీజీ జయంతి

ఏలూరు, అక్టోబర్ 11 : గాంధీజయంతి వారోత్సవ సందర్భంలో స్థానిక పట్టణ కాంగ్రెసు సంఘంవారు శాసనసభ్యులు శ్రీ మాలే వెంకటనారాయణ, పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ తూతా లక్ష్మీమూర్యనత్యనారాయణల అధ్వర్యాన పట్టణంలోని, వివిధ హరిజన వాడలు, కార్మిక వాడలలో పాదయాత్రలు ఏర్పాటుచేశారు. 2వ తేదీన కాంగ్రెసు భవనంవద్ద సామూహిక ప్రార్థనలు జరుపబడ్డాయి. ఆ సాయంకాలం శ్రీ వెంకటనారాయణ, స్థానిక కాంగ్రెసు కార్యకర్తలు వంగాయగూడెం, బొప్పిట్టుపేట, అరుంధతీపేటలు సందర్శించి మునిసిపల్ వర్కర్స్ సహకారంతో పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. 3వ తేది 9 వ వార్డులోను, 4వ తేదీని 17, 19 వార్డులలోనూ కార్మిక వాడలు సందర్శించారు. 4వ తేదీ సాయంకాలం కాంగ్రెసు కార్యాలయంలో జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో శ్రీ వెంకటనారాయణ, కార్యకర్తలు, కాంగ్రెసుయొక్క వివిధ కార్యక్రమాలలో అధికంగా పాల్గొనవలసిన ఆవశ్యకతను గురించి ఉపన్యసించారు.

గుండుగొలను

అక్టోబరు 2వ తేదీని, గుండుకొలను గ్రామంలోని కాలేజీ యువజన సంఘంవారు గాంధి పార్కులోని గాంధి విగ్రహం వద్ద జయంత్యుత్సవాలు జరిపారు. శ్రీ భోగరాజు భీమమోహనరావు జాతీయపతాకావిష్కరణ చేసి, గాంధీజీ చిత్రపటానికి పుష్పమాల వేశారు. శ్రీ ఎం. చంద్రశేఖర్, శ్రీ కాండూరి కరుణాకరరాజు (గ్రామ పంచాయితీ అధ్యక్షులు) గాంధీజీ గురించి ప్రసంగించారు. అనంతరం గాంధీజీ విగ్రహాన్ని గ్రామంలో ఊరేగించారు. (వ్య.వి.)

క్విబెక్‌లో కార్మిక మంత్రి అపహరణ

మాంట్రియల్, అక్టోబరు 11 : క్విబెక్ కార్మిక మంత్రి పీయర్‌లాపోర్టను ఎవరో ఇద్దరు వ్యక్తులు మరతుపాకులతో బెదిరించి ఎత్తుకుపోయారు. అదివరకే అపహరింపబడిన బ్రిటిష్ దవుత్యోద్యోగి భద్రతకు కెనడా ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తూ ఆయన విడుదలకు మారుగా అపహరించినవారు కోరిన వ్యక్తిని విడుదల చేస్తామని ప్రకటించి వున్నది. కాని ఆ ప్రకటన జరిగిన ఒక గంట వ్యవధిలోనే కార్మిక మంత్రిని అపహరించుకుపోవడం జరిగింది. క్విబెక్ విమోచనా దళం సభ్యులు బ్రిటిష్‌దౌత్యోద్యోగి జేమ్స్ క్రాస్‌ను అపహరించుకుపోయి అతని విడుదలకు పెట్టిన షరతులను ప్రభుత్వం అమలు చేయటానికి నిన్న తెల్లవారగట్ట భారతీయ కాలమాన ప్రకారం 3—30 గంటలతో గడువు తీరిపోయింది. దరిమిలా కార్మిక మంత్రి అపహరణ జరిగింది.

కార్మిక మంత్రిని ఎత్తుకుపోయినవారు క్విబెక్ విమోచనా దళంతో సంబంధం వున్నవారవునో కాదో వెంటనే వెల్లడి కాలేదు. ఈ కార్మిక మంత్రి వయసు 49 సంవత్సరములు. క్విబెక్ రాష్ట్ర మంతటా పోలీసులు గాలిస్తున్నారు.

బ్రిటిష్ దవుత్యోద్యోగిని ఈ విమోచనా దళంవారు 6 రోజుల క్రితం ఎత్తుకుపోయారు. ఆతని విడుదలకు బదులుగా 21 మంది రాజకీయ కైదీలను విడుదల చేయాలని వారు కోరుతున్నారు.

క్విబెక్ న్యాయమంత్రి పెలిషియర్‌పై ఒక ప్రకటన చేస్తూ అపహరణ కర్తలకు కొన్ని సూచనలు చేశారు. అయితే కైదీలు 21 మందిని విడుదల చేయటం మాత్రం జరుగదన్నారు. కాకపోతే ఈ 21 మంది రాజకీయ కైదీలపట్ల విచారణ సమయంలో కొంత దయ చూపించి వ్యవహరించటం, శిక్ష తగ్గించటం లాంటివి చేయగలమని ప్రభుత్వం తరపున ఆయన హామీ యిచ్చారు.

—:o:—

కాకినాడ టౌన్‌స్టేషన్‌లో విశ్రాంతి హాలు

కాకినాడ, అక్టోబరు 11:రెండు పడకల విశ్రాంతిగది ప్రారంభోత్సవ సందర్భంగా కాకినాడ పట్టణ రైల్వే స్టేషన్ ఆవరణలో జరిగిన సభకు పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ పుట్టా వెంకటరమణమూర్తి అధ్యక్షత వహించారు.

తూర్పు గోదావరిజిల్లా, కాకినాడ పట్టణ ప్రయాణికుల సంఘం కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్ కృష్ణజీ ప్రసంగించారు.

రైల్వే అధికారులు సమకూరుస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవలసిందిగా శ్రీ వెంకటరమణమూర్తి విజ్ఞప్తి చేశారు.

శ్రీ గోపాలకృష్ణయ్య, శ్రీ మేకా అచ్యుత రామయ్య ప్రసంగించారు.

టవున్ రైల్వే స్టేషన మాస్టరు శ్రీ బి. విశ్వనాథం స్వాగతం చెప్పారు.

కాకినాడ పోర్టు స్టేషను మాస్టరు శ్రీ త్రార్ వందన సమర్పణ చేశారు.

డాక్టర్ భగవంతం షష్టిపూర్తి ఉపన్యాసాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 11. ప్రఖ్యాత భారతీయ శాస్త్రజ్ఞులు డాక్టర్ కె. ఆర్. రామనాథంను ఆంధ్రప్రదేశ్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్‌వారు డాక్టర్ భగవంతం షష్టిపూర్తి ఉపన్యాసాలు ప్రారంభించవలసిందిగా ఆహ్వానించారు.

ఇక్కడ రీజియన్ రిసర్చ్ లేబరేటరీలో అక్టోబరు 14 వ తేదీ డాక్టర్ భగవంతం 60 వ జన్మదినోత్సవం రోజున సాయంకాలం 5—30 గంటలకు, డాక్టరు రామనాథం ప్రారంభోపన్యాసం ఇస్తారు.

ఆంధ్రప్రదేశ్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ ఎస్. వి. సుబ్బారావు అధ్యక్షత వహిస్తారు.

డాక్టర్ భగవంతం షష్టిపూర్తి ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాటయిన అఖిలభారత నిర్వాహక (ఆర్గనైజింగ్) సంఘంవారు గత సంవత్సరం కొంత మొత్తం సేకరించి, ఆ మొత్తమును డాక్టర్ భగవంతం షష్టిపూర్తి ఉత్సవ నిధిగా మార్చారు.

ప్రతి సంవత్సరం అక్టోబరు 14 వ ఉపన్యాసం ఖర్చుచేయుటకు ఒక ప్రముఖ శాస్త్రజ్ఞుని ఆహ్వానించాలని ఈ కమిటీ నిర్ణయించింది.

ఈ ఉపన్యాసాలు ఏటా జరిపించవలసిందిగా ఆ తరువాత ఈ కమిటీ ఆంధ్రప్రదేశ్ అకాడెమిని కోరింది.

—:o:—

జనసేవా సంఘం వితరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 11 : హైదరాబాదు పాతకాల చిక్కవాడి, పుత్లిబౌలి, ఎక్జిబిషన్ (గ్రౌండ్), గౌలిపురా డాచమన్ లలోని పోలియో కేంద్రాలలో వర్షబాధితులకు సెప్టెంబరు 23 మంచి 30 వరకు 25 వేల మందికి హైదరాబాద్ జైన్‌సేవా సంఘం వారు ఆహారం ఏర్పాటు చేశారు.

బాధితులకు పాత్ర సామగ్రి, కంబళ్లు, వస్త్రాలు కూడా పంచిపెట్టారు.

వరదవల్ల దెబ్బతిన్న రెండు జైనకుటుంబాలకు రు 1000, రు 500లు నగదు సహాయంగా యిచ్చారు.

సహాయం కోరే జైన కుటుంబాలవారు జైన సేవామండల్ గౌరవ కార్యదర్శి శ్రీ సురేంద్ర మావిత్రామ కలుపుకోవచ్చు.

బీదవారి గుడిసెలలో నివసించకుండా పెక్కు అంతస్తులు గల ఒక పెద్ద భవనాలను నిర్మించవలసిందిగా పురపాలక సంఘ ప్రత్యేకాధికారి శ్రీ సి. ఎస్. శాస్త్రికి జైన సేవా సంఘం అధ్యక్షుడు శ్రీ తోకర్షిప్రసాదియా, కార్యదర్శి శ్రీ సురేంద్ర మావిత్రాలు విజ్ఞప్తి చేశారు.

సహాయక కేంద్రాలకు ఆహార పదార్థాల రవాణాకు శ్రీ మదన్‌లాల్ జైకిషన్ తమ జీపును యిచ్చారు.

—:o:—

గౌలిగూడా టెలిఫోన్ ఎక్స్ఛేంజి

హైదరాబాదు, అక్టోబరు 11 గౌలిగూడా టెలిఫోను ఎక్స్ఛేంజి అత్యవసర మరమ్మతులు పూర్తి అయినాయి.

జంట నగరాలలో సెప్టెంబరు 21వ వర్షప్రమాదానికి గౌలిగూడా టెలిఫోన్ ఎక్స్ఛేంజి కూడా గురయింది.

గౌలిగూడా ఎక్స్ఛేంజికి 40 వేల టెలిఫోను వైర్లతో సంబంధం ఉన్నట్టు అధికారులు చెప్పిన సమాచారాన్ని అనుసరించి తెలుస్తున్నది.

ప్రతి దానిని పరీక్షించి బాగు చేయవలసి వచ్చింది. సిబ్బంది శ్రమపడి యీ లైనుల బాగు చేశారు.

ఇంకా ఎవరి సర్వీసు అయినా బాగు లేకపోతే వారు 404 నెంబరుకు ఫోను చేయవలసిందిగా కోరుతున్నారు.

శాశ్వత మరమ్మతులు త్వరలో పూర్తి కాగలవని భావిస్తున్నారు.

—:o:—

వరదబాధితులకు ఖాదీ వస్త్రాల విరాళం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 11 : హైదరాబాద్ వరద బాధితుల సహాయనిధికి హైదరాబాద్‌లోని బాగ్యనగరు ఖాదీ సమితి, కరీంనగర్ జిల్లా మెట్‌పల్లిలోని మెటపల్లి ఖాదీ గ్రామోద్యోగ ప్రతిష్ఠాన్ ఒక్కొక్కటి 10వేల రూపాయల విలువగల ఖాదీ వస్త్రాలు విరాళంగా ఇవ్వాలని నిశ్చయించినవి.

'ఫిజీ' దీవులకు సమితిలో సభ్యత్వం

సమితి, అక్టోబరు 11 : ఫిజీ దీవుల సమితిలో సభ్యత్వాన్ని పొందాయి. ప్రపంచ సంస్థలో యీ నూతన స్వతంత్ర దేశానికి స్థానమిస్తూ మండలి ఏకగ్రీవంగా తీర్మానించింది.

ఫిజీ తో సమితి సభ్య దేశాల సంఖ్య 127కి పెరిగింది.

హయత్ నగర్ బ్లాక్ అభివృద్ధి కార్యక్రమాలు

శ్రీ జె. వి. నరసింగరావు హితవు

హైదరాబాద్, అక్టోబర్ 11 : సమాజ వికాస వారోత్సవాల సందర్భంగా ఈ నెల 8వ తేదీన, హయత్‌నగర్ పంచాయితీ సమితి కార్యాలయంలో జరిగిన ఒక సభలో, ఉప ముఖ్యమంత్రి శ్రీ జె.వి. నరసింగరావు, బహుమతులను పంచిపెట్టారు.

జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ భోజరెడ్డి అధ్యక్షత వహించారు.

ఆ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, సమితి చేపట్టే కార్యక్రమాలు విలక్షణగా సాగటం లేదని పేర్కొన్నారు. అయితే హయత్‌నగర్ బ్లాక్‌లో 80 శాతం గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడడం ముదావహమనీ, తక్కిన 20 శాతం గ్రామాలలో కూడా విద్యుద్దీకరణ జరుగగలదనీ ఆయన పేర్కొన్నారు. గ్రామాల పురోభివృద్ధి కొరకు ఆయా గ్రామాలలో ప్రజలు ఉత్సాహంతో కృషి చేయాలనీ, ప్రతి చిన్న పనికి ప్రభుత్వం నిధుల కోసం అర్రులు చాచటం అనవసరమనీ శ్రీ నరసింగరావు హితవు చెప్పారు.

హయత్‌నగర్ సమితిని తెలంగాణా ప్రాంతీయ సంఘం చిన్న చూపు చూడకుండా ఉండేట్టు చేయాలని శ్రీ కె. ప్రభాకరరెడ్డి ఎం.ఎల్.సి., మాట్లాడుతూ, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇతర బ్లాకులకు పెద్దమొత్తాలు అందుతూవుండగా, హయత్‌నగర్ బ్లాక్‌కు తక్కువ అభివృద్ధి అవుతున్నదని ఆయన విచారం చేశారు.

శ్రీ భోజరెడ్డి మాటాడుతూ, హయత్‌నగర్ పంచాయతీ సమితి చాలా ప్రగతిశీలకమైనదని అన్నారు. హయత్‌నగర్ బ్లాక్ నిర్వహించిన కార్యక్రమాలన్నీ విజయవంతం అయినవనీ, జిల్లాపరిషత్తు చేపట్ట రోడ్డు రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసి, ప్రజలు, హైదరాబాద్ రావనవసరం లేకుండా వివిధ చోటలకు వెళ్లేందుకు సౌకర్యాలు కలుగజేయాలనీ, ఆయన అన్నారు. శ్రీమతి వరోజినీ పుల్లారెడ్డి మాటాడుతూ, తెలంగాణా ప్రాంతీయ సంఘం వచ్చే సమావేశంలో వివిధ పంచాయతీ బ్లాకులకు నిధుల కేటాయింపు గురించి తీర్మానం ఆమోదించబడగలదని పేర్కొన్నారు. హయత్‌నగర్ పంచాయితీసమితి ఉపాధ్యక్షులు శ్రీ ఆంజనేయశర్మ స్వాగతం చెప్పారు.

బెంగాల్‌లో కొత్తకాంగ్రెసు సభ్యుని దారుణ హత్య

మిద్నపూర్, అక్టోబరు 11 : కొత్త కాంగ్రెసు సభ్యుడు శ్రీ విజయ్ కృష్ణ జానను గుర్తు తెలియని వ్యక్తులు కొందరు దింగో అనే గ్రామంవద్ద మొన్న రాత్రి హత్య చేశారు. ఈ గ్రామం బరగ్‌పూర్ తాలూకాలో వున్నది.

ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదు. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

మల్లప్పురం కొత్త కాంగ్రెస్ కోశాధికారికి కత్తిపోట్లు

మల్లప్పురం, అక్టోబరు 11 : మల్లప్పురం జిల్లా కొత్త కాంగ్రెసు కోశాధికారి శ్రీ కె. పి. నారాయణ నాయరుపై ఎవరో కొంతమంది చెంగాట్టూర్ వద్ద కత్తితో పొడిచారు.

ఆయనను కొజికోడ్‌లోని ఆస్పత్రిలో చేర్చారు.

—:o:—

త్యాగరాజ గానసభ వార్షికోత్సవాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 11 : శ్రీ త్యాగరాజ గాన సభ 4వ వార్షికోత్సవాలకు గత గురువారమునాడు ఉప ముఖ్యమంత్రి శ్రీ జె.వి. నరసింగరావు రవీంద్రభారతిలో ప్రారంభోత్సవం చేశారు.

సభ అధ్యక్షుడు శ్రీ సి.వి. రాఘవరావు స్వాగతం చెప్పారు. శ్రీ నరసింగరావు సావనీర్ విడుదల చేశారు.

మొదటి రోజు శ్రీమతి నీల, శ్రీమతి కుంజుమణి (సిక్కిల్ సిస్టర్స్) పూట్ కచేరీ చేశారు. శ్రీ ఎం. ఎస్. అనంతరామన్ (వయోలిన్), శ్రీ తానోర్ ఉపేంద్రన్ (మృదంగం) శ్రీ కె.ఎన్ రంగాచారి (కంజిర) వాయించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ సి. వి. సారథి వందన సమర్పణ చేశారు.

రెండవ రోజు పద్మశ్రీ దమయంతజోషి కథక్ నృత్యం చేశారు. వజీర్‌మల్తాన్ పాగుకు కంపెనీ అధ్యక్షులు శ్రీ ఎ. ఎం. లాల్ ప్రధాన అతిథిగా పాల్గొన్నారు శ్రీ సి.వి. రాఘవరావు స్వాగతం చెప్పారు. సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. నారాయణ వందనసమర్పణ చేశారు.

ఉద్యోగులు — ఉద్యోగాలు

హైదరాబాద్, అక్టోబరు 11 : పెలవు అనంతరం, శ్రీ పయ్యాడ హైదరురాజా, శ్రీ ఎస్. వెంకటరావు య్యస్టానే, కరీంనగర్ జిల్లా రెవిన్యూ అధికారిగా నియమితులైనారు.

శ్రీ ఎస్. వెంకటరామయ్య పాలకొల్లు సహకార వ్యవసాయ పారిశ్రామిక సంఘం మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులైనారు. ఇంతవరకు సైడ్ మేనేజింగ్ డైరెక్టరు బాధ్యతలు నిర్వర్తించే కృష్ణా గోదావరిజిల్లా రెవిన్యూ అధికారి శ్రీ కె. సత్యనారాయణరావుకు, అదనపు బాధ్యతను తప్పించడం జరిగింది.

నిజాం చక్కెర ఫ్యాక్టరీ పరిపాలనా నిర్వహణ అధికారి (అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు) శ్రీ నాగరత్నం స్థానే, కడపజిల్లా రెవిన్యూ అధికారిగా నియమితులైనారు.

శ్రీ టి.నాగరత్నంను చిత్తూరు సహకార చక్కెర ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టరుగా నియించారు. శ్రీ జి.వి. చలపతిరావు యింతవరకు నిర్వహిస్తున్న పై అదనపు బాధ్యతను తప్పించారు.

విదేశాలలో శిక్షణ పొందటం జరిగినమీదట శ్రీ బి.సి.నరసింహారెడ్డిని బదిలీ చేసి, వరంగల్లు భూసార పరిరక్షణ (డివిజనల్) అధికారిగా నియమించారు.

శ్రీ ఎం. ఎ. బషీర్‌ను కడపలో భూసార పరిరక్షణ డివిజనల్ అధికారిగా నియమించారు. శ్రీ కె. రామలింగారెడ్డిని హైదరాబాద్‌లో భూసార పరిరక్షణ డివిజనల్ అధికారిగా నియమించారు. హైదరాబాద్‌లో (డివిజనల్) భూసార పరిరక్షణ అధికారిగా అదనపు బాధ్యతలను నిర్వహిస్తున్న శ్రీ ఎ. కృష్ణమూర్తి సహాయ భూసార పరిరక్షణ అధికారి (అసిస్టెంట్ సాయిల్ కన్సర్వేషన్ ఆఫీసర్)కి అదనపు బాధ్యతలను తప్పించారు.

ఖమ్మం సబ్ కలెక్టర్ శ్రీ ఎస్. నారాయణ, ఐ.ఎ.ఎస్. కు అక్టోబరు 12 నుంచి 20 రోజులు సెలవు మంజూరు అయింది.

సెలవు అనంతరం, శ్రీమతి డి ఎం డెరెబెల్లో, ఐ ఎ ఎస్, ప్రధాన పరిపాలనా శాఖలో, ప్రభుత్వ పరిపాలనా నిర్వహణ రిపోర్టు ఆఫీసరుగా నియమితులయినారు

సెలవు అనంతరం శ్రీ వి. ఆనందరావు, ఐ ఎ ఎస్ ను, చోడవరం సహకార వ్యవసాయ పారిశ్రామిక సంఘం లిమిటెడ్ (గోవాడ) మేనేజింగ్ డైరెక్టరుగా నియమించారు, ఇంతవరకు యీ అదనపు బాధ్యతలను నిర్వర్తించే విభాగపట్నం జిల్లా రెవిన్యూ ఆఫీసరు శ్రీ కె పురుషోత్తమనాయుడుకు అదనపు బాధ్యతలను తప్పించారు.

శ్రీ జి నిరంజనరావును, కర్నూలు జిల్లాలో సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేటిగా నియమించారు.

గుడ్లవల్లేరులో ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్ ప్రాజెక్టు ఆఫీసరుగా ఉంటున్న శ్రీ ఆర్. పాండురంగారావును బదిలీచేసి, ఏలూరులో జిల్లా పశువైద్య అధికారి (వెటరినరీ ఆఫీసర్)గా నియమించారు.

సెలవు అనంతరం శ్రీ టి. సత్యజోగి రాజును బదిలీచేసి, శ్రీ ఎస్. శ్రీనివాసరావు స్థానే శ్రీకాకుళంజిల్లా వెటర్నరీ ఆఫీసర్‌గా నియమించారు.

కంకిపాడులో ప్రాంతీయ పశుగణాభివృద్ధి విభాగంలో లైక్ స్టాక్ ఆఫీసరుగా శ్రీ జి. సాయయ్యను బదిలీ చేసి అదేచోట ప్రత్యేక జిల్లా వెటరినరీ ఆఫీసరుగా నియమించారు.

శ్రీ బి. నారాయణరావును, పెనుకొండలో జిల్లా వెటరినరీ ఆఫీసరుగా నియమించారు. సెలవు అనంతరము పెనుకొండలో జిల్లా రెవిన్యూఆఫీసర్‌గా ఉంటున్న శ్రీ ఎస్. శ్రీనివాసరావును బదిలీ చేసి మహబూబ్‌నగర్‌లో గ్రారెల పెంపకం క్షేత్రం (షీప్ ఫారమ్) సూపరింటెండెంట్‌గా శ్రీ ఐ. వి. సుబ్బారావు స్థానే నియమించారు. శ్రీ ఐ.వి. సుబ్బారావును హైదరాబాద్‌లో స్టాక్‌మన్ శిక్షణా కేంద్రంలో లెక్చరర్‌గా నియమించారు. పై స్థానంలో ఉంటున్న శ్రీ ఎ.ఎస్. కురేషీని బదిలీచేసి, హైదరాబాద్ నారాయణగూడాలోని వెటరినరీ ఆస్పత్రి సూపరింటెండెంటుగా నియమించారు.

శ్రీ రామకిషోర్‌ను మహబూబ్‌నగర్ జిల్లా వెటరినరీ ఆఫీసరుగా నియమించారు.

శ్రీ మహమ్మద్ పరీదుద్దీన్‌ను బదిలీచేసి హైదరాబాద్ జిల్లా వెటరినరీ ఆఫీసరుగా నియమించారు. శ్రీ వి.వి.సుబ్బారావును బదిలీ చేశారు.

—:o:—

కలకత్తాలో తమిళ పాఠశాల

అక్టోబర్ 14 న అజయ్ ముఖర్జీ ప్రారంభోత్సవం

కలకత్తా, అక్టోబరు 11 : కలకత్తాలో స్వర్గీయ అన్నాదురై పేరిట ఒక స్కూలును అక్టోబరు 14 వ ప్రారంభిస్తారు. ఈ పాఠశాలలో తమిళం బోధనా భాషగా వుంటుంది. దానికి పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి అజయ్‌ముఖర్జీ ప్రారంభోత్సవం చేస్తారు. కలకత్తాలో యిటువంటి స్కూలును ప్రారంభించటం యిదే మొదటి సారి.

సెంట్రల్ కలకత్తాలో ఒక అద్దె బిల్డింగ్‌లో యీ పాఠశాలను ఏర్పాటు చేస్తున్నారు.

—:o:—

ఖాదీగ్రామీణ పరిశ్రమల ఉద్యోగుల యిబ్బందులు

విజయవాడ, అక్టోబర్ 11- ఖాదీగ్రామీణ పరిశ్రమల బోర్డు ఉద్యోగులు కేంద్ర మంత్రి డా. కె.ఎల్. రావును యిక్కడ కలుసుకొని తమ యిబ్బందులను నివేదించుకొన్నారు. ఈ బోర్డుకు తగినంత ఆర్థిక స్థోమతు సమకూర్చటం లేదని ఉద్యోగులలో కూడా గ్రామీణ కరిశ్రమల శాఖ ఉద్యోగులకు కరువుభత్యం మరియూ ఖాదీ విభాగ ఉద్యోగులకు యివ్వకుండా వివక్షత చూపుతున్నారని వివరించారు.

బోర్డు పాలక వర్గంలో యీ విషయం చర్చించగలమని డా. రావు హామీ యిచ్చారు.

5 గురు మధ్యప్రదేశ్ ఎం.ఎల్. ఏ. లకు గాయాలు

తమిళనాడులో పర్యటించి వస్తుండగా వ్యాన్ ప్రమాదం

కోవిల్‌పట్టి, అక్టోబరు 11:మధ్యప్రదేశ్‌కు చెందిన ఐదుగురు యమ్. ఎల్. ఏ. లు వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్లు బూడమోరు ప్రమాదంలో చిక్కుకుని తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులలో భోపాల్‌కు, కోయంబత్తూరుకు చెందిన డిప్యూటీ డైరెక్టర్లు వున్నారు. ఈ బృందం ప్రయాణం చేస్తూ వున్న రెండు మోరు వ్యాములో ఒకటి ప్రమాదానికి లోనైంది.

ఈ మధ్యప్రదేశ్ ఎం. ఎల్. ఏ. లు తమిళనాడు లో వ్యవసాయాభివృద్ధి పరిశీలనకై చేసిన పర్యటన పూర్తి చేసుకుని తిరిగి వస్తున్నారు.

క్షతగాత్రులలో ఎం. ఎల్. ఏ. కుమార్ దివాన్, కోయంబత్తూరుకు చెందిన వ్యవసాయాధికారి కృష్ణమూర్తి ప్రమాద స్థితిలో వున్నారు.

క్షతగాత్రుల పేర్లు ఎం. ఎల్. ఏ. లు యువాలాల్ కుమార్‌దివాన్, రామ్‌పాల్, లట్టన్ సింగ్, ఉమావాద్‌సింగు, ఉట్నుపాల్ దేశ్‌దేశ్‌ముక్‌లు. మరో యిరువురు ఎం. ఎల్. ఏ. లు అదే వ్యాన్‌లో వున్నారు. కాని వారికి గాయాలు తగులలేదు.

కేరళ కాంగ్రెసు శాసన సభ్యుని రాజీనామా

ముస్లిం లీగ్‌లో ప్రవేశం

కోజికోడ్, అక్టోబర్ 11 : కేరళ కాంగ్రెసు రాష్ట్ర కమిటీలో ప్రముఖ సభ్యుడు శ్రీ కె. హసన్ కుట్టి తమ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి ముస్లిం లీగ్‌లో చేరడానికి నిశ్చయించారు.

కేరళ కాంగ్రెసు పార్టీ, మార్క్సిస్టులతో రహస్య సంబంధాలు పెట్టుకునే దోరణితో వ్యవహరిస్తున్నదని, కొద్దిమంది వ్యక్తుల ప్రయోజనాలకోసమే అది పని చేస్తున్నదని శ్రీ మని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మూలశంకకు త్వరగా ఉపశమనమైన హెడెక్‌సాతో చికిత్సను పొందండి - శస్త్రచికిత్స అవసరం ముగిసినట్లే!

కనుంకరలేని బాధ ఉందా? క్రమంగా దురద వుందా? మంటతో నెత్తురు కారుతుందా? అమోఘమైన చికిత్స ఎంతమాత్రమూ కాలయాపనచేయవద్దు! ఉపేక్షిస్తే తీవ్రమైన మలస్థితులకు దారితీసి-శస్త్ర చికిత్స తప్పనిసరి కావచ్చు. నాలంలో హెడెక్‌సాతో ఉపశమనాన్ని పొందండి. ఇది నమ్మకమైన అద్భుతమైన మూలశంక చికిత్సనమ. 108 దేశాలలో వైద్యులందరూ శిఫారసు చేస్తున్నారు. హెడెక్‌సా క్రమంగా గుణాన్నివ్వడ్డి బాధను దురదను తగ్గించి నొప్పుంది-చికిత్సనమ ఎంతమాత్రమ కష్టమని పించదు. హెడెక్‌సాలో ఉండే అమోఘమైన మందులు సామర్థ్యంగా గుణాన్ని కలిగించి రక్త శంకలను ముక్కలిచ్చి మీ ఆరోగ్యకరమైన టిష్యూ కణజాలం ప్రవృద్ధికి కలుగుతుంది. గమనించండి. మూల శంకలకు సహాయంలో హెడెక్‌సా చికిత్స చేసుకుంటే ముప్పుండు శస్త్ర చికిత్స అవసర ముండదు!

హెడెక్‌సాలో మత్తును కల్గించే మందులు విమియా లేవు.

అసలైన ఆర్మీ సూత్రాలు అమ్మకానికి అందుబాటులో ఏకైక తయారు చేయబడుతున్నవి.

ది డాలర్ కంపెనీ
337, కంబంపెట్ స్ట్రీట్
మద్రాసు-1.

ప్రసిద్ధి పొందిన హెడెక్సా అందరికన్న తక్కువ.

క్రిములు మిరపకాయలకు హానికరము
పంటను మందుతో రక్షించండి
హెలియోటాక్స్ మరియు రోగోర్



Heliotox ROGOR
TATA FISON PRODUCTS
TATA FISON RALLIS
టాటా ఫైసన్ రాలిస్
భారత

రాజధాని వార్తలు

ఎన్. నారాయణరెడ్డి ఆరోగ్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 11: గాయాలతో గాంధి ఆసుపత్రిలో చేర్చిన ఆంధ్రప్రదేశ్ (హైదరాబాదు) ఐ. ఎన్. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. నారాయణరెడ్డి సంతృప్తికరంగా కోలుకుంటున్నారు.

కొద్ది మాసాలక్రితం కర్నూలు పర్యటనలో రోడ్డుపై ప్రమాదం వంచి ఆయన బయట పడడం జరిగింది. బొప్పిలు విరగడం, తీవ్రమైన గాయాలు కావడం జరిగింది. అది ప్రమాదంలో శ్రీ నారాయణరెడ్డి భార్య అక్కడికక్కడే మరణించారు కూడా.

వర్షబాధితులు

ఇటీవల కురిసిన వర్షాల వల్ల కనివిని ఎరుగని వరదవల్ల హైదరాబాద్ నగరంలో అనేక ఇండ్లు తుడిచిపెట్టుకు పోయాయని, పేలాది ప్రజలు నిరాశ్రయులయినారని తెలంగాణా ఎమ్. జి. కోల సంఘాధ్యక్షులు శ్రీ కె. రామకృష్ణారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాధితులు వారి సమస్యలను, కోల్పోయారన్నారు. బాధితులలో ఎమ్. జి. కోలు ప్రభుత్వోద్యోగుల కుటుంబాలు పెక్కు గలవని ఆయన పేర్కొన్నారు.

చిన్న ఇళ్లు నిర్మించి పూర్తిగా యిండ్లు కోల్పోయిన అల్పాదాయ వర్గాల వారికి యివ్వాలని శ్రీ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులకు క్యాజువల్ అలవెన్సు యివ్వాలన్నారు. సంవత్సరంలోగా వదలి నిర్మాణ చేయనున్న వర్షబాధితులైన ఉద్యోగులకు ఉద్యోగకాలం మరి రెండు సంవత్సరాలు పొడిగించాలన్నారు.

వరదల భీభత్సం: చిత్రాల ప్రదర్శన

హైదరాబాదులో యిటీవల సంభవించిన వరదవల్ల కలిగిన నష్టాలను వివరించే ఫోటోగ్రాఫుల ప్రదర్శన అక్టోబరు 2వ వేదిక వర్ధని కళాశాలలో ప్రారంభించారు

17 ఫోటో స్టూడియోలవారు యీ ప్రదర్శనను ఏర్పాటు చేశారు.

పాడిపంటి ప్రవేశ టిక్కెట్టు ఉంది. దానితో ఒక ఇల్లుకట్టి అర్హులయిన బాధితునికి ఇవ్వదంవారు.

ఈ ముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ప్రదర్శనను తిలకించారు. ఫోటోగ్రాఫర్లు అభినందించారు.

చెత్తా చెదారం తొలగింపు

హైదరాబాద్-సికింద్రాబాద్ జంట నగరాలలో వరదకు గురయిన ప్రాంతాలను శుభ్రపరచడానికి 10 వేల ట్రక్కుల చెత్తాచెదారం బయటకు తోలవలసి వచ్చింది.

ఏడువేల మంది మునిసిపల్ పని వారు సైనికులు, సి. ఆర్. పి. వారు త్వరితంగా శుభ్రపరచే కార్యక్రమం పూర్తిచేశారు.

జంటనగరాల పుస్తక విక్రేతలు

హరిజన గిరిజనులకు 3000 ఇండ్ల నిర్మాణం

గుంటూరు జిల్లాలో కార్యక్రమం: కలెక్టర్ శ్రీ వెంకటరత్నం ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) గుంటూరు, అక్టోబర్ 11:

హరిజన, గిరిజనుల పునరావాస కార్యక్రమంలో గుంటూరు జిల్లాలో ఈ ఏడాది 3 వేల గృహాలు నిర్మించనున్నట్లు కలెక్టర్ శ్రీ ఎం. వెంకటరత్నం నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఈ వర్గాలవారికి పునరావాస కార్యక్రమం ప్రథమ దశ కింద 500 ఇండ్లు నిర్మింపబడ్డాయని కలెక్టర్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ పేర్కొన్నారు. రెండవ దశ కార్యక్రమంలో 800 ఇండ్లు శ్రైస్తవ సహాయ సంస్థలువారు నిర్మిస్తారు. ఇంటికి రూ. 500 వంతున ప్రభుత్వ గ్రాంటుగా ఇస్తుంది. మిగిలిన వ్యయం పంచాయితీ సమితులు భరించవలసి ఉంటుంది.

సమాజ వికాస వారోత్సవ సందర్భంగా జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలను కలెక్టర్ వివరిస్తూ గ్రామీణ అభివృద్ధి ప్రణాళికలు ప్రతి గ్రామానికి తయారవుతున్నాయన్నారు. గ్రామీణ ప్రజలకు తోడ్పడడానికి విత్తనములు, పశువులు, తేనెపట్టు, సరఫరా చేసి వారి ఆర్థికాభివృద్ధికి దోహదం చేయనున్నట్లు శ్రీ వెంకటరత్నం చెప్పారు. ఈ వారంలో వ్యవసాయ బావుల త్రవ్వకంలో ప్రత్యేక శిక్షణ గురువబడినది. హరిజన వాడలకు విద్యుత్ సరఫరా, రోడ్ల నిర్మాణకార్యక్రమం చేపట్టారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ప్రజారోగ్య పరిరక్షణ ఆవశ్యకతను వివరించడానికి ప్రచారం జరిగింది. హరిజన, గిరిజనులకు గృహ నిర్మాణం ప్రారంభమయింది.

పదేండ్లలో సాధించిన ప్రగతిని, భవిష్యత్తులో సాధించనున్న అభివృద్ధి గురించి విశేషంగా ప్రచారం చేశారు. సమితి ముఖ్య కేంద్రాల్లో సమాజవికాసం ప్రాముఖ్యం గురించి వివరించే పదస్సులు ఏర్పాటు చేశారు.

గుంటూరుజిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీవారు గుంటూరులోని పెరటి దొడ్లలో కూరగాయ తోటలకు ఉచితంగా ఎరువులు సరఫరా చేశారు.

గ్రామాల్లో ఋణ పరిశ్రమల స్థావనకు ఆవుత్సాహికులను ఆకర్షించడానికి ప్రత్యేకమైన ప్రచారం జరిగింది.

సమాజ వికాస సదస్సు

సమాజ వికాస వారోత్సవ సందర్భంగా నిన్న జిల్లాపరిషత్తు హాలులో సదస్సు జరిగింది. కలెక్టర్ శ్రీ ఎం. వెంకటరత్నం అధ్యక్షత వహించారు. జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ యం. నాగేశ్వరరావు స్వాగతం చెబుతూ బల్వంతరాయ్‌మెహతాకమిటీ సిఫార్సులలో ప్రధమంగా ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్‌లలో పరిపాలనా వికేంద్రీకరణ జరిగిందన్నారు. పరిపాలనా వికేంద్రీకరణవల్ల ప్రజలలో కొంత అసంతృప్తి పెరిగినమాట నిజమేనని ఆయన అంగీకరించారు.

జిల్లా అభివృద్ధిమండలులపై కొంత దుమారం బయలుదేరిందని శ్రీ నాగేశ్వరరావు పేర్కొంటూ, అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా నిర్వహింపబడేట్లు చూడవలసిన బాధ్యత జిల్లాపరిషత్తులు, పంచాయితీ సమితులపైన కలదన్నారు.

కలెక్టర్ శ్రీ వెంకటరత్నం మాట్లాడుతూ 10 ఏండ్లలో గుంటూరుజిల్లా సాధించిన ప్రగతిని వివరించారు. 1965—66 లో జిల్లా ఆదాయం రూ. 140—72 కోట్లుకాగా, 1968—69 లో రూ. 242.15 కోట్లు పెరిగింది. ఇది మొత్తం రాష్ట్ర ఆదాయంలో 10 శాతం.

మనిషి సగటు ఆదాయం సంవత్సరానికి 1965—66 లో రూ. 436.87 పైసలుకాగా 1968—69 లో రూ. 701.07 పైసలకు పెరిగింది.

1960—61 సంవత్సరంలో 6.30 లక్షల ఎకరాల భూమి సాగులో ఉంది. 1969—70 నాటికి 12.50 లక్షల ఎకరాల భూమి సాగులో ఉన్నది. నాగార్జునసాగర్ ఆయకట్టు వల్ల నీటిపారుదల సౌకర్యం విశేషంగా లభించింది. వ్యవసాయోత్పత్తి పెరుగుదల వల్ల ఆర్థికాభివృద్ధి జరిగింది. జిల్లా ఆదాయం పెరగడానికి వ్యవసాయాభివృద్ధి ప్రధాన కారణం.

1960—61 లో 40 వేల టన్నుల ఎరువులు జిల్లాలో ఉపయోగించారు. ఇప్పుడు ఎరువుల వాడకం 3.9 లక్షల టన్నుల ఉంది. క్రిమినాశకాల అవుషధాల వాడకం 8 రెట్లు పెరిగింది. 1960—61 లో 5.5 లక్షల ఎకరాలలో వరి పండించగా ఇప్పుడు 8.05 లక్షల ఎకరాల్లో పండిస్తున్నారు. 1960—61 లో 722 లఘుపరిశ్రమలు వుండగా, ఇప్పుడు 1818 ఉన్నాయి.

1960—61 లో వివిధ రంగాలలో పెట్టుబడులు రూ 257 లక్షలు కాగా, ఇప్పుడు రూ. 650 లక్షలు ఉన్నాయి. 1960—61లో 236 గ్రామాలకు విద్యుత్ సౌకర్యం ఉన్నది. 69—70 లో 411 గ్రామాలకు ఈ సౌకర్యం ఏర్పడింది. సెకండరీ పాఠశాలలు 162 నుండి 239 కి పెరిగాయి. డిగ్రీ కళాశాలలు 8 నుండి 17కు పెరిగాయి. వైద్యశాలలు 99 నుండి 202 కు పెరిగాయి.

1960—61లో సహకారసంఘములకు స్వల్పకాలిక ఋణాలు రూ. 124 లక్షలు యివ్వబడినవి. 1969—70 లో రూ. 389 లక్షలు వరకు సౌకర్యం కలుగజేయబడినది. దీర్ఘకాలిక ఋణాలు రూ. 13.75 లక్షల నుండి రూ. 248.28 లక్షలకు పెరిగాయి. ఈ పదేండ్లలో పంట దిగుబడిలో కూడా అపూర్వమైన ప్రగతి సాధించిన శ్రీ వెంకటరత్నం వివరించారు.

జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షుడు శ్రీ గణపా రామస్వామి [illegible]

పశుగణాభివృద్ధి: సిబ్బంది కృషి

డైరెక్టర్ షిరాజ్ ప్రశంస

విజయవాడ, అక్టోబర్ 11 : పశుగణాభివృద్ధి శాఖ ఇన్‌స్పెక్టర్లు గణనీయమైన సేవ చేశారని ప్రశంసించి వారి ఉద్యోగ స్థితిగతులు, వేతనాల స్కేళ్లు, ప్రమోషనులు మెరుగుపడే విధంగా త్వరలోనే చర్యలు తీసుకోగలమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పశుగణాభివృద్ధి శాఖ డైరెక్టర్ డా. బి.వి. షిరాజ్ ఇటీవల యిక్కడ ప్రకటించారు.

ప్రభుత్వం పంచవర్ష ప్రణాళికను అమలు పరచినప్పుడు గ్రామీణ పథకం జయప్రదంగా అమలు జరిగేందుకు పశుగణాభివృద్ధి శాఖ ఇన్‌స్పెక్టర్లు ఎంతో ఉత్సాహం, కార్యదీక్ష ప్రదర్శించారని ఆయన ప్రశంసించారు. పాల ఉత్పత్తిని అధికం చేయటంలో కూడా పశుగణాభివృద్ధి శాఖ ఇన్‌స్పెక్టర్లు భారత ప్రభుత్వం నిర్ణయించిన లక్ష్యాలను కూడా అధిగమించి అభివృద్ధి సాధించారని పేర్కొన్నారు.

కృష్ణాజిల్లా పశుగణాభివృద్ధి శాఖ ఇన్‌స్పెక్టర్లు సహోదరుడు ఇటీవల యిక్కడ హోటల్ దుర్గా భవనంలో డా. షిరాజ్ ప్రారంభోత్సవం చేశారు.

వెటినరీ సిబ్బందికి ప్రత్యేక జీతాలు ఇవ్వటం, పెండింగ్ గ్రేడులకు ప్రమోషన్ చేయటం కూడా అవసరమని ఆయా విషయాన్ని యితర సౌకర్యాలను త్వరలో కల్పించడానికి తమ శాఖలో ఒక ప్రత్యేక విభాగం నెలకొల్పాలని తాము సంకల్పిస్తున్నామని ఆయన వెల్లడించారు.

పశుగణాభివృద్ధి శాఖ సిబ్బందికి సంక్షేమ శిక్షణ యివ్వటానికి వ్యవసాయ విశ్వవిద్యాలయంవారు అంగీకరించారని ఆ శిక్షణ పొందటానికి ఇన్‌స్పెక్టర్లకు ప్రాధాన్యత, సౌకర్యాలు లభించగలవని, డా. షిరాజ్ వివరించారు.

డిప్యూటీ డైరెక్టరు— శ్రీ కె.వి. సత్యనారాయణ తమ ప్రసంగంలో గ్రామాలలో పశుగణాభివృద్ధిశాఖ సిబ్బంది ప్రజలకు ఎంతో సేవచేసి వారి ఆదరాభిమానాలు చూరగొన్నారని అందువల్ల వారి కోర్కెలను తీర్చటం ప్రభుత్వ విధి అన్నారు. రాష్ట్ర పశుసంవర్ధక అధ్యక్షులు శ్రీ ఎం. రామిరెడ్డికూడా సిబ్బంది సేవలను ప్రశంసించారు. ఈ సహోదరుడు అధ్యక్షత వహించిన శ్రీ అక్కినేని భాస్కరరావు (ఎం.ఎస్.పి.) తమ ప్రసంగంలో భారతదేశ అభివృద్ధి అంతా వ్యవసాయంమీద ఆధారపడినదని అందుకు భూమి విషయంలో పాటు పశువుల విషయంకూడా ఎంతో శ్రద్ధ తీసుకోవాలన్నారు.

సిబ్బందికి అనుకూలమైన విధంగా డైరెక్టరు ప్రతిపాదనలు పంపేటట్లు తమకు తెలిసిందని అవి త్వరలో ప్రభుత్వ ఆమోదం పొందగలవని ఆశించారు. శ్రీ వి. అంజయ్యలు వందన సమర్పణ చేశారు.

ఏలూరులో బాపూ చిత్రకళా ప్రదర్శన

ఏలూరు, అక్టోబరు 11: బందరు చిత్రకళాపంపత్—ఎమెస్కోవారు జిల్లా కేంద్ర గ్రంథాలయ భవనంలో బాపూ చిత్ర కళా ప్రదర్శన ఏర్పాటు చేశారు. ప్రదర్శనాన్ని జనవరి 15 తేదీన శ్రీ పంజేదేవ్ ప్రారంభించారు. శ్రీ కరిదిండి నారాయణరాజు అధ్యక్షతవహించారు

సహకార వ్యవసాయ సంఘాల రిజిస్ట్రేషన్‌లో జరుగుతున్న అలసత్వాలు

ఏలూరు, అక్టోబరు 11: ఆంధ్రప్రదేశ్ రెవిన్యూమంత్రి శ్రీ పి.భిమ్మారెడ్డిగారు పత్రికా ప్రతినిధులతోమాట్లాడుతూసహకార వ్యవసాయ సంఘాలను రిజిస్టరు చేయవలసివస్తే, దరఖాస్తు వచ్చినప్పుడు ప్రభుత్వ రెవిన్యూ, సహకారశాఖల మధ్య జరుగుతున్న "నిత్యం ముందా, చెట్టుముందా; అనే విధమైన వ్యవహారం తమ దృష్టికి వచ్చిందన్నారు.

సహకార వ్యవసాయ సంఘాన్ని రిజిస్టరు చేయవలసిది సహకార శాఖవారు గనుక అలాంటి దరఖాస్తు ముందుగా వారి వద్దకు వస్తుంది. వారు ఆ దరఖాస్తుదారులతో, దరఖాస్తుదార్లు రెవిన్యూ అధికార్ల వద్దనుండి రిజిస్టరు కాబోయే సహకార వ్యవసాయ సంఘానికి సాధ్యమైనంత భూమిని కవులుకు యివ్వగలమని హామీపరిచేకాని వస్తేనే తామా సంఘాన్ని రిజిస్టరు చేస్తామని, ఆ దరఖాస్తు దార్లను రెవిన్యూవారివద్దకు పంపడం, రెవిన్యూవారు సంఘం ముందుగా రిజిస్టరు కావిడే దానికి భూమి యివ్వాలా, యివ్వరాదా అనే విషయం నిర్ధారించడానికి పనుపడుగాన ముందుగా రిజిస్ట్రేషన్ పూర్తి చేయవలసివస్తే, వారిని వెనుకకు పంపడం జరుగుతోంది.

ఈ విధంగా ముందుగా భూమి యిస్తామని, రెవిన్యూశాఖవారుండి హామీ లేవలసివస్తే, కోరడానికి, సహకారశాఖవారికివీలైన అధికారంలేదు. ఏ అధికారియైనా యిలా విధమైన హామీ లేదనే కారణం వలనే, సంఘాన్ని రిజిస్ట్రేషన్ చేయడం నిరాకరిస్తే, అరడు తన విద్యుక్త ధర్మాన్ని ఉల్లంఘించిన వారగుటయేగాక, తన చర్యకు సమాధానం చెప్పుకొనవలసియుండునని మంత్రి గారన్నారు. (స్వ.వి.)

విజయవాడలో 7వ తేదీన జరిగిన ఆంధ్రప్రదేశ్ శాలివాహన మహోత్సవంలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి

విజయవాడలో జరిగిన గాంధి శతజయంతి వారోత్సవ సందర్భములో 7వ తేదీన నృత్య ప్రదర్శన యిచ్చిన ప్రఖ్యాతి నర్తకి శ్రీమతి వి. కనకదుర్గకు రజతపాత్రను బహూకరిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి

పేలగుళ్లపై కొబ్బరిచెట్టు

కృష్ణాజిల్లాలో కొత్తగా పథకం: ముంజులూరు గ్రామంలో ప్రారంభం

(స్వకీయ విలేఖరి)

బందరు, అక్టోబరు 11: బంటుమిల్లిసమితి ముంజులూరు గ్రామంలో మాగాణి చేలగట్లపై కొబ్బరిమొక్కలు నాటే కార్యక్రమం వ్యవసాయశాఖవారు అమలు చేస్తున్నారు. 200 ఎకరాలభూమి గట్లపై 4,200 కొబ్బరిమొక్కలు నాటేందుకు రైతులకు ఉచితంగా పంచిపెట్టారు. సమితి అధ్యక్షులు శ్రీ పిన్నింటి సమిడేశ్వరరావు అధ్యక్షతన ఈ సందర్భంలో సభ జరిగింది. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీ టి. సత్యనారాయణ ప్రసంగిస్తూ "కృష్ణాజిల్లాలో చేపట్టిన ఎకైక పథకం యిదని, రైతులు పంటలతోపాటు కొబ్బరిమొక్కల ద్వారా తమ ఆదాయం పెంచుకొనేందుకు చక్కటి అవకాశం గా సద్వినియోగం చేసుకోవలసిందిగా సూచించారు.

జిల్లా వ్యవసాయక్షేత్రాధికారి శ్రీ పై. శివరామకృష్ణయ్య పీటిని పెంచే విధానం, క్రిమి బారినుండి కాపాడుకునే పద్ధతులను వివరించారు.

శ్రీ పిన్నింటి సమిడేశ్వరరావు ఈ పథకం క్రింద, సమితి ప్రాంతం రోడ్లకు రెండు వైపుల ఈ మొక్కలు నాటేందుకు ప్రభుత్వం సహాయ పడాలని కోరారు.

వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ కె. నాగమునేశ్వరరావు, రైతు వ్యవసాయ ఉద్యోగి సంబంధాలు వివరించారు.

ఈ కార్యక్రమానికి బి. డి. ఒ. శ్రీ బి.వి. సుబ్బారావు అధ్యక్షం వహించారు. శ్రీ పి. హెచ్. గంగరాజు వందన సమర్పణ చేశారు.

:o:

హరిజనుల ఇండ నిర్మాణం

విస్సన్నపేట సమితిలో ఆర్థిక సహాయం

విస్సన్నపేట, అక్టోబరు 11 : కృష్ణాజిల్లా విస్సన్నపేట పంచాయితీ సమితి పరిధిలో లోగడ సాంఘిక సంక్షేమశాఖ వారిచే ఉచిత నివేశ స్థలములు పంపిణీ చేసిన హరిజనులకు, ఇండ్లు కట్టుకునే నిమిత్తం కృష్ణాజిల్లా కలెక్టరువారు ప్రభుత్వ సహాయ విధి క్రింద ప్రస్తుతం ఒక్కొకరికి రు50లు చొప్పున పంపిణీ చేసిన రు 20,850లు, తెల్లదేవరపల్లి, (తూర్పు), పడమరలు), దేవూడి, పోతవరప్పాడు, కొండవర్లు, వర్షతాపురం, వెలగలగూడెం (రంగాపురం శివారు) శ్రీరామపురం (ముచ్చిపల్లి శివారు)రామానగరం(పుల్లేటిశివారు),మిట్టగూడెం (తాతకుంట్ల శివారు) గ్రామ హరిజనులకు రు 20,150 లు, శ్రీ జి. జేసురత్నం మాజీడు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరువారి సమక్షమున శ్రీ పి. బాలకోటయ్య విస్సన్నపేట బి. డి. ఒ. పంచిపెట్టారు.

:o:

అన్నవరంసమితి పంచాయతి రాజ్ మినిస్టీరియల్ సిబ్బంది సంఘం

తేడుపూడి, అక్టోబరు 11 : తూర్పు గోదావరి జిల్లా అన్నవరం పంచాయితీ సమితి పంచాయితీరాజ్య మినిస్టీరియల్ సిబ్బంది సంఘం సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగింది. 1970—71 సంవత్సరానికి ఈ దిగువ కార్యవర్గం ఎన్నికయ్యింది.

శ్రీ ఎస్. మరిడయ్య అధ్యక్షులు, శ్రీ పి. హెచ్. రాజరత్నం ఉపాధ్యక్షులు, శ్రీ కె. శంకరశర్మ కార్యదర్శి, శ్రీ కె. నరసింహమూర్తి సంయుక్త కార్యదర్శి, శ్రీ అరిగేల వెంకట్రావు కోశాధికారి.

శ్రీ వి. అబ్బాయి, శ్రీ డి. పద్మిదాపండం కార్యవర్గం సభ్యులు.

పంచాయితీల్లో సంపూర్ణ విశ్వాసం

మంత్రి శ్రీ వెంగళరావు స్పష్టీకరణ

గిద్దలూరు, అక్టోబరు 11:గాంధిజయంతి ఉత్సవముల సందర్భమున ప్రత్యేకముగాఏర్పాటు చేయబడిన గిద్దలూరు నేస్తవారపుపేట పంచాయితీ సమితి సభ్యుల సంయుక్త సమావేశములో రాష్ట్రమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రసంగిస్తూ, రాష్ట్రంలో పంచాయితీరాజ్ పరిపాలన వల్ల విస్తృతప్రభావము ఏర్పడినమాట వాస్తవమని, కనుకనే ఆయన కొందికాలంక్రితం తాను పంచాయితీచేంబరు అధ్యక్షులుగా ఉన్నకాలంలోనే పంచాయితీ జిల్లా పరిషత్‌ల శాసనమునకు అవసరమైన మార్పులు సూచిస్తూ ఒక సమగ్ర నివేదికను సమర్పించామని చెప్పారు. అసలు, ఈ సంస్థలకు సంపూర్ణాధికారముల నగి, అనధికారుల పరిపాలనపట్ల విశ్వాసముంచడమైనాచెయ్యాలి, లేక పోతే వంజాబులో లాగ ఈ వ్యవస్థను రద్దుచేసి ప్రభుత్వమే పరిపాలన నిర్వహించాలని అన్నారు. అయితే తమకు పంచాయితీ రాజ్యవ్యవస్థలో సంపూర్ణవిశ్వాసం వున్నదని, ప్రజాస్వామ్య సుస్థిరతకు గ్రామాభ్యుదయానికి ఈ సంస్థలు సరిగా పనిచేసిన నాడు ఎంతో తోడ్పడి, సత్వరాభివృద్ధి జరుగగలదనే ఆశాభావాన్ని ప్రకటించారు.

ఈ సభకు శాసన మండలి అధ్యక్షులు శ్రీ పీడతల రంగారెడ్డి అధ్యక్షత వహించారు.

పంచాయితీ రాజ్య పరిపాలనలో విశ్వాసం నడలిన మాటవాస్తవమేనని, ఇటీవల జరిగిన ఎన్నికల తీరువిధానము, మరింత నిరాశకలిగించినవని, అయినప్పటికి ప్రజావిశ్వాసమునుబడసిన ఎన్నికైన ప్రతినిధులు అధిక శ్రద్ధతో తమ గ్రామాల అభివృద్ధికి ప్రజాసహకారము సంపాదించిననాడే గ్రామాభివృద్ధి కార్యములు చురుకుగా సాగగలవని శ్రీ రంగారెడ్డి స్పష్టం చేశారు.

కేవలము ప్రభుత్వనిధులపై ఆధారపడి పనిచేసే వ్యవస్థలుగాకక, పంచాయితీలు, సమితులు, పరిషత్తులు తమ స్వశక్తితో నిధులను పెంపొందించుకొని, స్వయంపోషక సంస్థలుగా వెలుగొందాలనే ఆశయంతోను, అట్టి కార్యక్రమానికి ప్రజాసహకారము లభించగలదనే నమ్మకతో తొలుత ఈ సంస్థల నిర్మాణము జరిగినదని ఆ ఆశయాన్ని నెరవేర్చుటకు ఎల్లరూ యత్నించాలని ఉద్బోధించారు.

ప్రథమములో ఒంగోలుజిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ ఎం. భాస్కరరెడ్డి స్వాగతం పలికారు.

గిద్దలూరు శాసన సభ్యులు శ్రీ డి. పండురంగారెడ్డి, మార్కాపురం శాసన సభ్యులు శ్రీ సి. వెంగయ్య, శాసన మండలి సభ్యులు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి కూడ ప్రసంగించారు.

దేవస్థానపుపేట సమితి మాజీ అధ్యక్షులు శ్రీ మూర్తిరెడ్డిగారు వందన సమర్పణ గావించారు.

అనంతరము గాంధిజీ జీవితముపై శ్రీజలగం వెంగళరావు ఆధ్వర్యమున జరిగిన సదస్సులో గాంధిజీ ఉపదేశించిన రామరాజ్యం పై శ్రీయు. కృష్ణయ్య, గాంధిజీ—సంఘ సంస్కరణపై శ్రీ సాంబశివారెడ్డి, గాంధిజీ రచనాకళపై శ్రీ వి. నాగయ్య తమ ప్రసంగవ్యాసాలు చదివారు.

:o:

మిత్రులం - నేను

గ్రంథావిష్కరణ

ఏలూరులో సభ

ఏలూరు, అక్టోబరు 11 : స్థానిక గ్రంథాలయ భవనంలో జరిగిన బహిరంగ సభలో శ్రీ గొల్లపాటి వెంకటసుబ్బయ్య రచించిన "మిత్రులు—నేను అనే గ్రంథాన్ని శ్రీ నార్ల వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. సభకు సుప్రసిద్ధ కాంగ్రెసు నాయకులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ వేగుంట కనకరాజు బ్రహ్మం స్వాగత వచనాలు పలికారు. శ్రీ లింగం వీరభద్రయ్య చౌదరి సభను ప్రారంభించారు. శ్రీ కలిదిండి నారాయణరాజు, శ్రీ వెంకట సుబ్బయ్యను దుశ్శాలువలతో సత్కరించారు. సర్వశ్రీ సంజీవదేవ్, పువ్వాడ శేషగిరిరావు, చెరుకువాడ వెంకట్రావయ్య, సావిదేవంజాల రామశర్మ, బి. వి. నరసింహారావు, శ్రీమతి టి. కృష్ణాబాయిగార్లు గ్రంథకర్త రచనా వైశిష్ట్యాన్నిగురించి మాట్లాడారు.

శ్రీ వెంగావెంకటప్పయ్య వందన సమర్పణ చేశారు. (స్వ.వి)

:o:

రోసూరులో క్షేత్రయ్య సంగీత నృత్య కళాశాల

రోసూరు: కృష్ణాజిల్లా దివితాలూకారోసూరు గ్రామంలో మొవ్వ క్షేత్రయ్య సంగీత నృత్య కళాశాల బ్రాంచికి మొవ్వ పరిషత్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ మొవ్వ వెంకట కృష్ణారావు అధ్యక్షతన ప్రారంభోత్సవం జరిగింది. కళాశాల హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ చోడవరపు పాపయంతరావుగారు దీనికి ప్రారంభోత్సవము చేశారు. కళాశాల నిర్వహణ భారము వహించుటకు స్థానికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు సర్వశ్రీ తుమ్మల రామబ్రహ్మం, బొద్దులూరి జాన్ వెస్లీరావు గారలు అంగీకరించారు. అంతకు ముందు రామచంద్రపురము ముందు మొవ్వ క్షేత్రయ్య సంగీత ఉత్సవ కళాశాలా విద్యార్థులు చక్కగా నృత్య ప్రదర్శనలు చేశారు. క్షేత్రయ్య జీవిత విశేషాలు బాలికలకు నృత్య శిక్షణ ఈయవలసిన ఆవశ్యకతను గూర్చి సర్వశ్రీ కొండుచింతల నాంచారయ్య, బొద్దులూరి జాన్ వెస్లీరావు ప్రసంగించారు. 40 మంది విద్యార్థినులతో కళాశాల బ్రాంచి ప్రారంభింపబడింది. శ్రీ నానాజీగారు అతిథులకు అల్పాహార విందు చేసి వాట్యాచార్యులైన శ్రీ పసుమర్తి రామలింగేశ్వర శర్మను మాతవ వస్త్రాలతో సత్కరించారు.

దినఫలాలు

మాతవ వ్యవహారాలకు అక్టోబరు 12 సోమవారం మధ్యాహ్నం 11—23 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. మధ్యాహ్నం 10—30 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు. 13 మంగళవారం ఉదయం 8—11 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. ఉదయం 10—30 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిది. ప్రయాణాలకు:—అక్టోబరు 12 సోమవారం మధ్యాహ్నం 11—23 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. మధ్యాహ్నం 2—30 వరకు నక్షత్రం సామాన్యం. (అమృతయోగం మంచిది) తరువాత మంచిదికాదు. (మృత్యుయోగం మంచిదికాదు) 13 మంగళవారం ఉదయం 8—11 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. ఉదయం 10—30 వరకు నక్షత్రం మంచిదికాదు. (కాలయోగం మంచిదికాదు) తరువాత సామాన్యం (సిద్ధియోగం మంచిది) (కార్యజయం, దుర్ముహూర్తములు గమనించవలెను)

జన్మదినఫలం : అక్టోబరు 12 ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాలలో మీ కార్యక్రమాలు క్రమపద్ధతిలో నెరవేరుతాయి. సంవత్సరం మధ్యలో మీ తాలూకు వస్తువులపోయే ప్రమాదం ఉంది. ఆర్థిక వ్యవహారాలు ఇబ్బందికటకటలే. బాగుంటాయి. ఉద్యోగంలో హోదాల నిమిత్తం ప్రయత్నం చేయడానికి ఇది సమయంకాదు. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. అధికవ్యయం జరుగుతుంది. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

12 10 1970 సోమవారం

శ్రీ శు. 1892 [illegible] భాద్రపద 20

మేషం

వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. సమయానికి యేదో ఒక విధంగా డబ్బుచేతికి రాగలదు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి భరణి నక్షత్ర జాతకులుమాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృషభం

వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులతో కలుస్తుంటారు. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగా ఉంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి. కృత్తికా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే ఉదయం బాగుంటుంది.

మిథునం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. సంతోషకరమైన వార్తలనువింటారు. ప్రయాణాలు వలిస్తాయి. ఆర్ద్రా నక్షత్ర జాతకులకుమాత్రం ఉదయం బాగా ఉండదు.

కర్కాటకం

ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. కొంతమంది వ్యక్తుల మిమ్మల్నిమోసం చేయడానికి ప్రయత్నిస్తారు. సహోదరులతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఆశ్లేష నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

సింహం

అన్ని వ్యవహారాల్లోను మీకు తగిన ఫలితం లభిస్తుంది. సాటివారిలో గౌరవం బాగుంటుంది. విద్యార్థులకు పోటీపరీక్షల్లో పాల్గొంటారు. ఆరోగ్యం బాగుంటుంది. మఘా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే ఉదయం బాగా ఉంటుంది.

కన్య

వ్యాపారంలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు తొలగుతాయి. ఆడంబరంకోసం వ్యయం చేస్తారు. హస్త నక్షత్ర జాతకులు ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

తుల

వ్యాపారంలో మాతనావకాశాలు లభిస్తాయి. సోదరులతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. ఆరోగ్యం బాగుంటుంది. మాతవ విషయాలను తెల్సుకోగలరు. స్వాతి నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే ఉదయం బాగుంటుంది.

వృశ్చికం

వృత్తిలో సాటివారి పోటీ తగ్గుతుంది. మిత్రులకు సహాయం చేస్తారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. కోర్టు వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. మూలా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే ఉదయం బాగుంటుంది.

ధనుస్సు

భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. మీకు సుముఖులు ఉపయోగించగల పరిచయాలు ఏర్పడతాయి ప్రయాణాలు చేస్తారు. ఉత్తరాషాఢ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే ఉదయం బాగుంటుంది.

మకరం

వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. బంధుమిత్రులను కలుసుకొంటారు. విలువైన వస్తువులు కొంటారు. శతభిషా నక్షత్ర జాతకులు మాత్రం ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కుంభం

వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. బంధుమిత్రులను కలుసుకొంటారు. విలువైన వస్తువులు కొంటారు. శతభిషా నక్షత్ర జాతకులు మాత్రం ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మీనం

వ్యవహారం చేస్తామన్నవారు సమయానికి తప్పుకొన్నారు. ఉద్యోగంలో మెప్పుకుదగిన కార్యభారాన్ని వహిస్తారు. కుటుంబ వ్యవహారాల్లో ఆధిక వ్యయం జరుగుతుంది. రేవతి నక్షత్ర జాతకులు మిగిలినవారికంటే ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

పాలకొల్లులో కళాశాల భవనం

ముఖ్యమంత్రిచే శంకుస్థాపన

పాలకొల్లు, అక్టోబరు 11 : రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి యిక్కడ శ్రీ అద్దేవల్లి సత్యనారాయణమూర్తి గవర్నమెంటు కళాశాల భవన శంకుస్థాపన చేశారు. బహిరంగసభకు విద్యాశాఖ మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి తమ ఉపన్యాసములో రాష్ట్ర పురోగతిని గురించి వివరముగా మాట్లాడుతూ కాంగ్రెసులో వచ్చిన చీలికలను గురించి వివరించారు. తాము శ్రీమతి ఇందిరాగాంధిని బలపరచు కారణములు వివరీకరించారు. శ్రీ మొరార్జీ దేశాయ్ బ్యాంకుల జాతీయముపై గురించి ఒప్పుకుని ఆర్డినెన్సు చేయుచున్నందున శ్రీమతి గాంధి ఆ శాఖను తీసుకున్నారని అన్నారు.

కొంతేరులో శ్రీ బాపినీడుకు సన్మానం

కొంతేరు పంచాయితీ శ్రీ అల్లూరి బాపినీడుకు సన్మానము చేశారు. బహిరంగసభకు మంత్రి శ్రీ దాసరి పెరుమాళ్లు అధ్యక్షత వహించారు. శ్రీ బాపినీడు కమ్యూనిస్టులు చేయుచున్న కార్యకలాపములను గమనించవలసిందిగా కోరారు. శ్రీ జక్కంపెట్టి ఆదినారాయణ గ్రామ అభివృద్ధికి అంతా కలసియుండవలసిందిగా కోరారు. అనంతరము విందు ఏర్పాటు చేశారు.

వ్యవసాయ కూలి మహాసభ

పశ్చిమ గోదావరి జిల్లా వ్యవసాయ కూలి మహాసభ జమ్మూరు గ్రామంలో జరిగింది. సభకు జిల్లాలో అన్ని ప్రాంతములనుండి సభ్యులు వచ్చారు. బందరు అంకతూములు భూస్వాములనుండి తీసుకొని వ్యవసాయ కూలీలకు ఇవ్వ

నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కృషి

కొత్త కాంగ్రెస్ కొత్త వ్యూహం: పాట్నాలో ఎ.ఐ.సి.సి. ప్రముఖంగా చర్చించే సూచన

పాట్నా, అక్టోబరు 11 : మితవాద అభివృద్ధి నిరోధకులు, తీవ్రవాద దుష్ప్రచారకులు వీలుచిక్కినప్పుడల్లా తమపై దాడి చేస్తూ తమకుచికాకు కల్పిస్తున్న ఈతరుణంలో కొత్త కాంగ్రెసు ఎ. ఐ. సి. సి. ఇక్కడ సమావేశమై బొంబాయి మహానగర దరిమిలా తాము చేసిన కృషిని గురించి పరిశీలించి కొత్త ఉత్సాహాన్ని సిద్ధం చేసుకొంటుంది.

ద్వివిధమయిన సవాలును ఎదుర్కొనడానికి కొత్త కాంగ్రెస్ అనుసరించదలచిన కొత్త పద్ధతుల గురించి, ఈ వారంలో ఆ పార్టీ కార్యవర్గం న్యూఢిల్లీ సమావేశాలలో ఆమోదించిన తీర్మానాలలో సూచనప్రాయంగా తెలియవచ్చింది.

శాశ్వత సమస్యగా తయారయిన నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించడం కొత్త కాంగ్రెసు ఉత్సాహంలో ఒకభాగంగా ఉంటుంది. 1971 నాటికి అయిదు లక్షల మందికి ఉపాధిని కల్పించే తక్షణ లక్ష్యాన్ని ఒకదానిని కార్యవర్గం ప్రభుత్వానికి నిర్దేశించింది. ప్రతి కుటుంబానికి నెలసరి ఆదాయం కనీసం 100 రూపాయలు వుండే పథంగా వచ్చే అయిదేండ్లలో ప్రతి కుటుంబంలో కనీసం ఒక సభ్యునికి ఉపాధినికల్పించడమనే దీర్ఘకాలిక లక్ష్యాన్ని కూడా కార్యవర్గం తన తీర్మానంలో సూచించింది.

అక్టోబర్ 13 న ఇక్కడ ప్రారంభమయ్యే ఎ. ఐ. సి. సి సమావేశంలో నిరుద్యోగ సమస్యతోపాటు భూసంస్కరణల అమలు సమస్య, భూగరిష్ఠ పరిమితుల సమస్య కూడా ప్రధానంగా చర్చకు రాగలవని భావిస్తున్నారు.

కొత్త కాంగ్రెసు కార్యవర్గ దేశ రాజకీయ, ఆర్థిక పరిస్థితిపై ఆమోదించిన తీర్మానంలో నిరుద్యోగ సమస్యతోపాటు భూసంస్కరణల సమస్యకు కూడా ప్రముఖ స్థానం ఇచ్చారు. ఈ తీర్మానంలో రాష్ట్ర ప్రభుత్వాలకు కొన్ని మార్గదర్శక సూత్రాలను నిర్దేశించారు. ఈ సూత్రాల ప్రకారం రాష్ట్రాలు తమ భూగరిష్ఠ పరిమితి చట్టాలను సవరించి 1971 ఆఖరునాటికి వాటిని అమలు జరపాలని కోరడం జరిగింది.

హేతుబద్ధమయిన సంపద, ఆదాయంవిధానాన్ని నిర్దేశించడానికి ప్రయత్నించడం ద్వారా కొత్తకాంగ్రెస్ పార్టీ ఆర్థిక, సాంఘిక రంగంలో తన కార్యక్రమాలను మరి కొంత ముందుకు తీసుకు పోవడానికి కృషిచేస్తుంది. వేతనాలు, ధరలు పెరుగుదల అనే సమస్యలను పరిష్కరించడానికి, పై విధానంలోనిదే, నిజమయిన వేతనాలు, ధరల విధానాన్ని రూపొందించవలసిందని పార్టీ అభిప్రాయపడుతోంది.

సభకు సన్నాహాలు

ఎ. ఐ. సి. సి. సమావేశానికి 15 మైళ్ల దూరంలో వున్న సదాఖత్ ఆశ్రమంలో (బీహార్ కొత్త కాంగ్రెస్ పి. సి. సి. ప్రధాన కార్యాలయం) అక్టోబర్ 12 న జరిగిన సమావేశమైనప్పుడు కొత్తకాంగ్రెస్ కార్యవర్గం పై సమస్యను గురించి ఇతర సమస్యల గురించి మరి కొంత పరిశీలన జరుపుతుంది.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత బీహార్‌లో కాంగ్రెసు సమావేశాలు జరగడం ఇదే మొదటిసారి. మామూలు ఎ. ఐ. సి. సి. సమావేశాలవలేకాకుండా ఈ ఎ. ఐ. సి. సి సమావేశానికి దాదాపు కాంగ్రెసు మహాసభకు మాదిరిగా ఆర్భాటం చేస్తున్నారు. కొత్త కాంగ్రెస్ అధ్యక్షుని ఊరేగింపు, కుటీర పరిశ్రమల ప్రదర్శన, యువజనుల సమావేశం, మహిళా సమావేశం విద్యార్థుల సమావేశం వుంటాయి.

ఈ సమావేశాల నిర్వహణకు మూడులక్షల రూపాయల ఖర్చు కాగలదనుకొంటున్నారు. ఖర్చు అంతటినీ తమ సంఘమే భరిస్తున్నట్లు ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. పి. శర్మ తెలియజేశారు.

కొత్త కాంగ్రెసు నాయకుల ఆగమనం అక్టోబర్ 12 న ప్రారంభమవుతుంది. కొత్త కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఆదివారం మధ్యాహ్నం చేరుకొంటారు. పాట్నా జంక్షన్ స్టేషన్‌వద్ద స్వాగత సత్కారాల అనంతరం ఆయనను ఊరేగింపుగా సమావేశ స్థలమయిన రాజేంద్రనగర్ కుతీసుకొని వెడతారు.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి కూడా ఈ ఊరేగింపులో పాల్గొంటారని మొదట అనుకొన్నారు. అయితే ఇది జరగడం లేదు. ఆమె ఆవేళ సాయంకాలం మాత్రమే విమానంలో ఢిల్లీనుంచి వస్తారు.

దాదాపు 1500 మంది కార్మికులు, కళాకారులు సభాస్థలికి తుది మెరుగులు దిద్దుతున్నారు. 500 మంది ప్రతినిధులు 10000 మంది ప్రేక్షకులు, ఆహ్వాన సంఘం సభ్యులు. కూర్చునే పందిరి నిర్మాణం రేపు ఉదయానికి పూర్తి అవుతుంది. రాజేంద్ర స్టేడియంలో 250000 మంది కూర్చోడానికి వీలు వున్నది.

అవసరమని అనుకొన్న పక్షంలో ఎ. ఐ. సి. సి. సమావేశాలు అక్టోబరు 15ఉదయం కూడా కొనసాగుతాయి. శ్రీమతి గాంధి తదితర అగ్రనాయకులు అక్టోబరు 15న గాంధీ మైదాన్‌లో బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ప్రధాన మంత్రి, కాంగ్రెస్ అధ్యక్షుడు అక్టోబరు 16 న న్యూఢిల్లీ చేరుకొంటారు.

మద్రాసు, అక్టోబరు 11 : తమిళనాడు శాసన మండలికి శాసన సభనుంచి ఎన్నికవలసిన స్థానానికి ఈనెల 27 వ తేదీన జరిగే ఉప ఎన్నికలో శ్రీ సి. ఆర్. కొండ్రపన్ను డిఎంకె అభ్యర్థిగా నిలుచుమంచాలని డి. ఎం. కె. పార్లమెంటరీ బోర్డు నిర్ణయించింది.

విప్లవం గురించి ఇందిరాగాంధి బెదిరింపులు

శ్రీ మిశ్రా విమర్శ

న్యూఢిల్లీ, అక్టోబరు 11 : కాంగ్రెసు దేశం గమనించక పోయినట్లయితే, సామ్యవాదం దిశగా పయనించడంలో విఫలమయినట్లయితే, విప్లవం రాగలదని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి మొన్న జైపూర్‌లో చేసిన వ్యాఖ్యలు బెదిరింపు వంటివని సంస్థా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. డి. మిశ్రా నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

కాంగ్రెసుకు తోడు సోషలిజం కోసం విలవిలడి, ఇన్నేండు గా ఆ మార్గంలో పయనించిన పార్టీలు ఇంకేవి లేవా ? అని శ్రీ మిశ్రా ప్రశ్నించారు.

తానే సోషలిజం దూతనని ఆమె ఎలా చెప్పుకో గలరు ? అసలు రహస్య మేమిటంటే, తాము శాశ్వతంగా అధికారంలో ఉండడానికిలుగా సోషలిజం అనే పదాన్ని ఆమె వాడుకొంటున్నది అని శ్రీ మిశ్రా అన్నారు.

—:o:—

వేదఘోష పాఠికి సన్మానం

విజయవాడ, అక్టోబరు 11 : దేవీ నవరాత్రుల సందర్భంగా చివరి రోజు యీనాడు విజయ దశమి నాడు వేదపండితులకు ఘనంగా సన్మానం జరిగింది.

నిన్న సాయంత్రం యిక్కడ వేద భవనం (గోపాలకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ డా. లక్కావజ్ఝల వెంకటేశ్వర్లు గృహం)లో వేదశాస్త్ర పరిషత్ చతుస్త్రం శతవార్షికోత్సవం జరిగింది. ఈ వార్షికోత్సవ సభకు ప్రఖ్యాత వేద విద్వాంసులు శ్రీయుతులు ఉప్పులూరి గణపతిశాస్త్రి, రాజమను అప్పన్నశాస్త్రి, కృష్ణమూర్తిశాస్త్రి, రేమల్లె సూర్యప్రకాశశాస్త్రి, గార్లతో సహా వివిధ జిల్లాల నుండి అనేక మంది విద్వాంసులు విచ్చేశారు.

ఈ విద్వాంసులందరి సమక్షంలో శ్రీ గణపతిశాస్త్రి అధ్యక్షతన ఘనచక్రవర్తి శ్రీ విశ్వనాథ జగన్నాథ ఘనపాఠికి షష్ట్యబ్దపూర్తి సన్మానం రు 116 లున్నూ, వేదసామ్రాట్ శ్రీ శ్రీపాద శ్రీరామన్నసింహఘనపాఠికి రు 1116 లతో పాటు సువర్ణ కంకణ బహూకరణ జరిగింది.

వేదశాస్త్ర పరిషత్ తరపున డా. లక్కావజల వెంకటేశ్వర్లు స్వాగతం పలికారు. శ్రీ జంధ్యాల నారాయణమూర్తి వందన సమర్పణ చేశారు.

వేద విద్వత్ సన్మానసభ

పూర్ణానందంపేటలోని దేవీ భవనం (కవుతా పూర్ణానందం గృహం)లో విజయదశమి ద్వితీయంనాడు ధార్మిక వేదవిద్వత్సన్మాన సభ జరిగింది.

శ్రీయుతులు విశ్వనాథ సత్యనారాయణ, ధర్మపరపు సీతారామాంజనేయులు గార్ల పర్యవేక్షణలో జరిగిన యీ సన్మాన సభకు అనేక జిల్లాల నుండి ప్రముఖ వేద పండితులు ఘన పాటీలు విచ్చేశారు. శ్రీ విశ్వనాథ జగన్నాథఘన పాటి స్వాగతం పలికారు.

తూర్పుగోదావరిలో కుటుంబనియంత్రణ

రాజమండ్రి, అక్టోబరు 11 : ఈ సంవత్సరం మార్చిఆఖరువరకు తూర్పుగోదావరి జిల్లాలో 35224 స్టెరిలైజేషన్ చికిత్సలు చేశారు.

ఇక్కడి గాంధిరన్ ఆస్పత్రిలో టూరిస్టువారాలకు శంకుస్థాపన చేస్తూ కేంద్ర ఆరోగ్య ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి పేర్కొన్నారు. రు 75 వేల వ్యయంతో ఆ వార్డును రూపొందించనున్నారు.

కృష్ణా జిల్లా మొవ్వ గ్రామంలో ప్రాంతీయ పశుగణాభివృద్ధి కేంద్ర భవనాలకు మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం ప్రారంభోత్సవం చేసినప్పుడు తీసిన ఈ ఫొటోలో మొవ్వ సర్పంచ్ శ్రీ నుండ వెంకట బసవ కుటుంబరావు, పార్లమెంట్ సభ్యుడు శ్రీ యార్లగడ్డ లంకినీడు ప్రసాద్, పశుగణాభివృద్ధి అధికారి శ్రీ ఆర్ నాగరాజన్, పెట్టబడి సర్జన్ డాక్టరు యలమంచిలి శంకరరావు, జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎస్. శాస్త్రి, భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకట గంగాధరరావు గార్లను చూడవచ్చు.

ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు

కాకినాడ తీరంలో పల్లపు ప్రాంతాల మునక : పులిగడ్డ వద్ద కుండపోత

హైదరాబాదు, అక్టోబరు 11 : ఆంధ్రప్రదేశ్ అంతటా మొన్నటివరకు విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని నిన్న ఇక్కడకు అందిన వార్తల వల్ల తెలిసింది.

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన శక్తి ప్రభావంగా కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలలో భారీ వర్షాలు కురిశాయి.

భారీ వర్షాల మూలంగా తీర ప్రాంతంలోని పల్లపు ప్రాంతాలన్నీ నీట మునిగి పోయాయని కాకినాడ నుండి పి. టి. ఐ. విలేఖరి నిన్న రాత్రి వార్త పంపారు.

సముద్రంలోకి వెళ్లే కాల్వలో బోట్లు రాకపోకలు నిలిపివేశారు. సముద్రం అల్లకల్లోలంగా ఉన్నట్లు హెచ్చరించే సంకేతాన్ని రేవు అధికారులు ఎగురవేశారు.

కోస్తాలో వచ్చే రెండు రోజులలో ఒక మాదిరి నుంచి భారీ వర్షాల వరకు కురుస్తాయని వాతావరణ పరిశోధన శాఖవారు చెబుతున్నారు.

మద్రాసు, అక్టోబరు 11 : బంగాళాఖాతంలో మొన్నఏర్పడిన అల్పపీడనశక్తి ఇవుడు తీర ప్రాంతానికి కదలి పోయి ఉత్తర తమిళనాడు, దక్షిణ మైసూర్‌లపై కేంద్రీకరించింది.

దీని ప్రభావంవల్ల కోస్తా ఆంధ్రప్రదేశ్‌లోను రాయలసీమలోను, తెలంగాణాలోనువిస్తారంగా వర్షాలు పడ్డాయి. బందరులో 9 సెంటీమీటర్లు, కాకినాడ, నిడదవోలులో 8 సెంటీమీటర్లు, విజయవాడ విమానాశ్రయం వద్ద అయిదు సెంటీమీటర్లు, నెల్లూరు, అనంతపురంలో 4 సెంటీమీటర్లు, రెంటచింతల, కడప, తిరుపతిలో మూడు సెంటీమీటర్ల వర్షం కురిసింది. ఆంధ్ర కోస్తాలో శుక్రవారం నాటి ఉష్ణోగ్రత మామూలు స్థాయికి అయిదు నుంచి ఎనిమిది డిగ్రీలు తక్కువగా ఉన్నది.

రాగల 24 గంటలలో రాయలసీమలోను, కోస్తా ఆంధ్రలోను విస్తారంగా వర్షాలు కురుస్తాయి. అంటే కోస్తా ఆంధ్రలోని అన్ని జిల్లాలలోను ఒక మాదిరి నుంచి భారీ వర్షాల వరకు కురియవచ్చు.

48 గంటల తర్వాత ఆంధ్ర ప్రదేశ్‌లో వర్షం తగ్గిపోవచ్చు.

గుంటూరు, అక్టోబరు 11 : కుటుంబ నియంత్రణబోనస్ శిక్షణా కేంద్రం నెలకొల్పడానికి భవననిర్మాణానికి ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. పరిసింగరావు శుక్రవారం నాడు అరకిలోమీటర్ల దూరంలోగల నల్లపాడు సమీపంలో శంకుస్థాపన చేశారు.

కేరళ కార్మికుల దౌర్జన్యం: పోలీసుల లాఠీఛార్జి

35 మందికి గాయాలు

కొట్టాయం, అక్టోబరు 11 : అర్బుతికి సమీపంలో గల కుమరకంలో సమ్మె చేస్తున్న వ్యవసాయ కార్మికులు అల్లరి చెలరేగి పోయి రాళ్లు విసిరిన ఫలితంగా పోలీసులు లాఠీఛార్జి చేశారు. ఈ సంఘటనలలో ఇద్దరు సబ్‌ఇన్‌స్పెక్టరు 12 మంది పోలీసులు, 11 మంది స్త్రీలతో సహా 25 మంది వ్యవసాయ కార్మికులు గాయపడినట్లు తెలుస్తున్నది.

ఒక పోలీసు కానిస్టేబిల్‌ను ఒక కార్మికుడు కత్తితో పొడవగా అతడికి రొమ్ములో, చేతిపై గాయాలు తగిలినట్లు, దారిని పోయే ఒక వ్యక్తికి తలపై లాఠీ దెబ్బలు తగిలినట్లు తెలుస్తున్నది.

అధిక వేతనాలు, తదితర సౌకర్యాలుకోరుతూ మార్క్సిస్టు మితవాద కమ్యూనిస్టు, ఐ. ఎన్. టి. యు. సి. కార్మిక సంఘాలకు చెందిన కార్మికులు యీ నెల మొదటి నుండి సమ్మె జరుపుతున్నారు.

దసరా ఉత్సవాలకు రాష్ట్రపతి హాజరు

న్యూఢిల్లీ, అక్టోబరు 11 : రాష్ట్రపతి శ్రీ గిరి, ఉపరాష్ట్రపతి శ్రీ పాఠక్, ప్రధాని శ్రీమతి గాంధీలు నిన్న రామలీలా మైదానంలో జరిగిన దసరాఉత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. 10 రోజులపండి బ్రహ్మాండంగా జరుగుతున్న విజయదశమి ఉత్సవాలు నిన్నటితో ముగిశాయి.

రావణాసురుడు, ఇంద్రజిత్తు, కుంభకర్ణుల దిష్టిబొమ్మలను తగులబెట్టిన ఉత్సవాన్ని సుమారు 10 లక్షల మంది తిలకించినట్లు అంచనావేశారు.

ఉత్సవాలకు హాజరైన ప్రజలను ఉద్దేశించి రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని ప్రసంగిస్తూ దేశసేవాదీక్ష వహించవలసిందిగా ఉద్బోధించారు.

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ప్రధానమంత్రి శ్రీమతి గాంధి అంతకు ముందు రామ లక్ష్మణులం మ్రగోళ గొడుగును తిలకం దిద్దారు. బాణాన్ని వేసి రావణ ఎక్కిన నువిశాలమైన రామలీలా మైదాన సుంతలూ తిరిగి, లక్షలాది స్త్రీ పురుషుల గౌరవాభినందనాలను ముకుళితహస్తాలతో స్వీకరించారు.

ఎర్రకోట ఎదురుగా గల ఫ్రెడ్ మైదానంలో కూడా ఇలాంటి ఉత్సవాలే జరిగాయి. శ్రీ గిరి, శ్రీ పథక్, శ్రీమతి గాంధి, అక్కడకు కూడా వెళ్లారు.

ఢిల్లీలో సుమారు 200 ఇతర చోట్లు కూడా ఇలాంటి ఉత్సవాలు జరిగాయి. న్యూఢిల్లీలోరామాయణ నాటక ప్రదర్శనం జరిగింది.

రామలీల మైదానంలో ఏర్పాటైన ఒక పెద్ద బహిరంగ సభలో శ్రీమతి గాంధి ప్రసంగిస్తూ రామాయణంలో మాదిరిగానే భారత దేశం ఈ నాడు ధర్మంకోసం, సత్యం కోసం యుద్ధం చేస్తున్నదనీ, ప్రజలు సహకరించినట్లయితే సౌభాగ్యం, ఆర్థిక స్వాతంత్ర్యం సమకూర్చే కనీలో మనం విజయం సాధించడం తథ్యమనీ అన్నారు.

సాంకేతిక నిపుణులకు స్వంతంగా ఉపాధికల్పన

—జిల్లా పథకాలు అమలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబరు 11: సాంకేతిక శిక్షణ పొందిన వ్యక్తులకు స్వయంగా ఉపాధి కల్పన చేసుకుని తమకు తాము సహాయం చేసుకొనేందుకు వారికి చేయూత నిచ్చే నిమిత్తం ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ఒక ప్రాజెక్టును నిర్వహించాలని సంకల్పించింది.

ఉపాధి శిక్షణ విషయాల డైరెక్టరు సహాయం తీసుకుని ప్రభుత్వం స్వీయ ఉపాధి విషయం జిల్లా కమిటీ అనే పేరిట ఒక కమిటీని ఏర్పాటు చేసింది.

ఒక్కొక్క జిల్లాకుగాను ఏర్పాటుచేసే ఈ కమిటీలో జిల్లా కలెక్టరు అధ్యక్షుడుగాను, ఆ జిల్లాలోని పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్, జిల్లాలోని పరిశ్రమలు, వాణిజ్య శాఖ అసిస్టెంటు డైరెక్టరు సభ్యులుగా, జిల్లా ఉపాధి వ్యవహారాల అధికారి (ఎంప్లాయ్‌మెంటు ఆఫీసర్) సభ్యుడు, కార్యదర్శిగా వుంటారు.

కమిటీ సమావేశాలను కార్యదర్శి ఏర్పాటు చేస్తారు. సాంకేతిక శిక్షణ పొందిన వ్యక్తులు స్వయంగా ఉపాధి కల్పించుకొనేందుకు చేయగల సాధ్యతను చేస్తున్న కృషిని ఈ సమావేశాలలో సమీక్షిస్తారు.

కార్యదర్శి పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్‌లు కలిసి, ఎస్సెంజీ రిజిస్ట్రారులో నమోదు అయిన అభ్యర్థులను రప్పించి, వారికి స్వయంగా ఉపాధికల్పన చేసుకొనేందుకు ప్రోత్సాహకరంగా సలహాలు ఇస్తారు.

వారికి పరపతి సౌకర్యాలను కూడా ఇండస్ట్రియల్ అండ్ బేంకు జరుగుతుంది.

జిల్లాలోని పారిశ్రామిక వాణిజ్య శాఖ అసిస్టెంటు డైరెక్టరు, సాంకేతిక సంస్థలు ఇచ్చే సలహాలు నిబంధనలు అనుసరించి కార్యదర్శికి తోడ్పడతారు.

ప్రయోగాత్మకంగా మొదట రవాణాకాన్ని మహాబూబ్ నగర్, నల్గొండ, ఆదిలాబాదు జిల్లాలలో అమలు జరుపుతారు.

రాష్ట్రానికి ఎరువుల అవసరం పెరుగుదల

అధికార ప్రతినిధి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 11 : నాలుగవ ప్రణాళికా కాలంలో చెరకు, పొగాకు, మామిడిగింజలు, జనుము మొదలైన వాటి అధిక రాబడి రకాల కార్యక్రమం నిమిత్తం, వివిధ ప్రాజెక్టు ప్రాంతాల్లో మామూలు పంటలనిమిత్తం ఆంధ్రప్రదేశ్‌లో 72లక్షలటన్నుల ఎరువులు అవసరమవుతాయి.

ఎరువుల వినియోగంవల్ల రాబడి పెరగడంతో ఆంధ్రప్రదేశ్‌లోనిరైతులు, దేశంలోని యితర ప్రాంతాలలోని రైతులకన్నా ఎరువులు ఎక్కువగాకోరుతున్నారని, వ్యవసాయశాఖ ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు. అందువల్ల ఎరువుల అవసరం ఏటేటా పెరుగుతున్నది. 1969—70లో 12.50 లక్షల టన్నుల ఎరువులు అవసరమైనవి. రాష్ట్రంలో మొత్తం 11.85 లక్షల టన్నుల నత్రజని ఎరువులు సరఫరా చేయబడ్డాయి.

1970—71, 1971—72, 1972—73, 1973—74 సంవత్సరాలలో వరుసగా 14 లక్షల టన్నులు, 14.50 లక్షల టన్నులు, 15 లక్షల టన్నులు, 16 లక్షల టన్నుల ఎరువులు అవసరమవుతాయి.

1969—70లో రాష్ట్రంలో మొత్తం దాదాపు 13 లక్షల ఎకరాలలో ఎరువులు ఉపయోగించబడ్డాయి. సంటల వారీగా చూస్తే 4లక్షల 50 వేల ఎకరాలలో వరి, 3,09,920ఎకరాలలో మొక్కజొన్న, 10 వేల ఎకరాలలో సజ్జలు, 1,15,000 ఎకరాలలో జనుము, 1,10,000 ఎకరాలలో ప్రత్తి, 1,31,000 ఎకరాలలో వేరుసెనగ, అరవై వేల ఎకరాలలో ఆముదపు గింజలు, 7 వేల ఎకరాలలో నువ్వులు సరఫరాచేయబడ్డాయి.

1973—74నాటికి వివిధ పంటలు కలిపి 2 లక్షల భూమి పరిమాణం రెట్టింపు అవుతుంది.

చైనాతో పూర్తిగా రాష్ట్రాల సంబంధాలు పునరుద్ధరణ

పెకింగ్‌కు సోవియట్ రాయబారి చేరిక

పెకింగ్, అక్టోబరు 11 : మూడున్నర సంవత్సరాల అనంతరం సోవియెట్ యూనియన్ చైనాతో పూర్తి దౌత్యసంబంధాలను పునరుద్ధరించి తమరాయబారిని నిన్న పెకింగ్‌కు పంపింది. సోవియెట్ రాయబారి శ్రీ పెసీ బాల్బిటకోవ్ నిన్న పెకింగ్ చేరారు.

1967 ఏప్రిల్‌లో పెకింగ్ నుండి రాయబారి శ్రీ పెల్లి పెసీస్‌ను వెనుకకు పిలిపించిన తరువాత చైనాలో తమ రాయబారి నెలకొనే సోవియెట్ యూనియన్ నియమించలేదు. అప్పటినుండి పెకింగ్‌లో రష్యాకువార్తాసిబ్బందే స్థాయిలో దౌత్యాధికారి ఉంటూ వచ్చారు.

పెకింగ్‌కు సోవియెట్ రాయబారి చేరుకున్నట్లు టాస్ వార్తా సంస్థ, న్యూచైనా వార్తా సంస్థ నిన్న ప్రకటించాయి. అయితే వివరాలు యివ్వలేదు.

రష్యా దక్కకు బదులుగా తన రాయబారిని కూడా చైనా త్వరలో మాస్కోకు పంపగలదని భావిస్తున్నారు.

వాజ్‌పేయీకి 2 లక్షల పర్సు

బహూకరణ

బెంగుళూరు జనసంఘ్ నిర్ణయం

బెంగుళూరు, అక్టోబరు 11 : జనసంఘ్ అధ్యక్షుడు శ్రీ వాజపేయీ నవంబర్ చివరి వారంలో బెంగుళూరుకు వచ్చినప్పుడు ఆయనకు 2 లక్షల రూపాయల పర్సును బహూకరించాలని జనసంఘ్ పార్టీ విధాన వారు నిన్న నిర్ణయించారు.

కేంద్ర ప్రభుత్వ పతనానికి కృషి

డి.ఎం.కె. బలపరచదని కరుణానిధి ప్రకటన

మద్రాసు, అక్టోబరు 11 : ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రపతిపాలన విధింపు సమస్యను సాకుగా తీసుకుని కేంద్రంలో శ్రీమతి ఇందిరా గాంధి ప్రభుత్వాన్ని పడగొట్టే ఏ ప్రయత్నాన్ని కూడా తమ పార్టీ బలపరచబోదని తమిళనాడు ముఖ్యమంత్రి, డి. ఎం. కె. పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎం. కరుణానిధి నిన్న ఇక్కడ ప్రకటించారు.

అన్నాదురై జయంతి సందర్భంగా ఇక్కడ ఏర్పాటయిన బహిరంగ సభలో శ్రీ కరుణానిధి ప్రసంగిస్తూ శ్రీమతి ఇందిరా గాంధిని గద్దెదించడంవల్లగాని, లేదా ఇందిరా గాంధి ప్రభుత్వంపై విమర్శకు దిగడం వల్లగాని, యు. పి. పరిణామాలలో ఏర్పడిన మయిన రాజ్యాంగ సమస్యలు పరిష్కారం కాబోవని అన్నారు.

ఏదో విధంగా శ్రీమతి గాంధి ప్రభుత్వాన్ని పడగొట్టడం ద్వారా 1972 కు ముందే పార్లమెంటుకు మధ్యంతర ఎన్నికల్ని జరిగేటట్టు చేయవచ్చునని సంస్థా కాంగ్రెస్ నాయకులు శ్రీ మొరార్జీ దేశాయ్, శ్రీ కామరాజులు అంచనాలు వేస్తున్నారని ఆయన చెప్పారు.

ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రపతిపాలన విధింపును తమ పార్టీ ఆమోదించడం లేదనీ, అయినప్పటికీ ఆ కారణంగా శ్రీమతి గాంధి ప్రభుత్వాన్ని తొలగించడానికి తోడ్పడి, దేశవ్యాప్తంగా రాష్ట్రపతిపాలన తీసుకురావడం తమ పార్టీకి ఇష్టంలేదనీ శ్రీ కరుణానిధి తెల్పారు.

లోక్‌సభలో డి. ఎం. కె. నాయకుడు శ్రీ కె. అంబుజగన్, ఉపనాయకుడు శ్రీ కె. మనోహరన్‌లతో తాము, యు. పి. లో రాష్ట్రపతి పాలన విధించబడిన అనంతరం కలిగిన పరిణామాలను గూర్చి చర్చించామని శ్రీ కరుణానిధి చెప్పారు.

కేంద్రంలో శ్రీమతి గాంధి ప్రభుత్వం 1972 ఎన్నికలవరకు కొనసాగాలని డి. ఎం. కె. కోరుతున్నదని ఆయన స్పష్టం చేశారు. శాంతి భద్రతల దృష్ట్యా మధ్యంతర ప్రభుత్వం కొనసాగడం అవసరం. అలా కాకుండా ఉత్తరప్రదేశ్‌లో మాదిరిగా ప్రధానమంత్రులు తరచుగా మారుతున్నట్లయితే భారతదేశంలో అవ్యవస్థ ఏర్పడుతుంది. దవుర్భాగ్యం పెచ్చరిల్లి అరాచకశక్తులు ప్రయోజనం పొందుతాయి అని ఆయన వివరించారు.

ఇందిరాగాంధి ప్రభుత్వం కొనసాగాలని డి. ఎం. కె. నిర్ణయించుకున్నదంటే, అందుకు కారణం దేశాన్ని రక్షించాలన్న భావమే కాని ఆమెను రక్షించాలన్న ఉద్దేశ్యంకాదు అని శ్రీ కరుణానిధి తెలియజేశారు.

తమ విధానాలు శ్రీమతి గాంధి ప్రభుత్వ విధానాలు ఒకే విధంగా ఉన్న సందర్భాలలోనే డి. ఎం. కె. శ్రీమతిగాంధి ప్రభుత్వానికి మద్దతు ఇచ్చిందనీ, భాషా విధానంవంటి సమస్యలపై ఆ ప్రభుత్వాన్ని వ్యతిరేకించిందనీ శ్రీ కరుణానిధి చెప్పారు రాష్ట్రాలకు స్వయం నిర్ణాయక ప్రతిపత్తి ఉండాలన్న కోరిక విషయంలో శ్రీమతి గాంధి ప్రభుత్వాన్ని వ్యతిరేకించడానికి తాము వ్యతిరేకించమని కూడా ఆయన తెల్పారు.



ఎక్సైడ్ నాణ్యత సాటిలేనిది

మద్రాసు, సైనూరు, ఆంధ్రప్రదేశ్, కేరళకు మెయిన్ ఏజెంటు
ది జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లి.,
మద్రాసు - కోయంబత్తూరు - బెంగుళూరు - హైదరాబాద్ - ఎర్నాకులం.

EJAC-I (GEC-H) TEL

TRAYONS ట్రేయాన్స్ రెయాన్ నూలు రేపటి మోస్తరులను నిర్మించును

ట్రేయాన్స్, రెయాన్ నూలు వట్టువంటి తరగడ. ప్రత్తి యొక్క మృదుత్వము, మెరుగును వృద్ధిచేసి, గోగునార, ప్రత్తి, పట్టు మొదలగు వాటినుండి చేయు గృహాలంకరణకు కావలసిన బట్టలు తయారుచేయ వీలగుచున్నది. వట్టు బట్టలకు శ్రేష్ఠకరమైన చూపు నొసగుచున్నవి. కృత్రిమ దారముల ఉష్ణోగ్రతలను ఎదుర్కొనగ శక్తి నొసగును. గాజు బట్టల పెళుసుదనమును తగ్గించును. కుచ్చులతో నిగ నిగలాడు నాణ్యమైన తివాసీలు, రగ్గులు, బ్లాంకెట్లు ఉత్పత్తి చేయవీలగును.

75, 100, 120, 150, 300 నెంబరులలో దొరుకును.

వ్యాపార సంప్రదింపులకు:
రేయాన్ ట్రేడర్స్ ప్రైవేట్ లిమిటెడ్
61, శంబుదాస్ వీధి, మద్రాసు-1.
టెలిగ్రామ్: సెర్యార్న్. ఫోన్: 20117 & 20118
కాలు: పి.బి.నం. 253. సేలం. పి.బి.నం. 154. మధురై పి.బి.నం. 1372. కోయంబత్తూర్.

NAS-119TG



యు.పి లో రాష్ట్రపతి పాలన ప్రజాస్వామ్య విరుద్ధం

శిరోమణి అకాలీదళ్ తీవ్ర విమర్శ

జలంధర్ అక్టోబర్ 11 :

ఉత్తరప్రదేశ్ లో శ్రీ చరణ్ సింగ్ కు మెజారిటీ శాసన సభ్యుల మద్దతు వున్నప్పటికీ రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టడంద్వారా ప్రధానమంత్రి ప్రజాస్వామ్య వ్యతిరేకమైన చర్య తీసుకున్నారని శిరోమణి అకాలీదళ్ (ఫెరుమన్ వర్గం) కార్యవర్గం నిశితంగా విమర్శించింది.

ఈ కార్యవర్గం నిన్న ఇక్కడ సమావేశమై ఉత్తరప్రదేశ్ లో ప్రతిష్టంభనలు చేపట్టిన వైఖరిని తమ పార్టీ బలపరుస్తున్నదని ఒక తీర్మానంలో ప్రకటించింది. రాష్ట్రపతి తన నిర్ణయాన్ని పునః పరిశీలించాలని ఈ తీర్మానంలో విజ్ఞప్తి చేశారు.

బాదల్ మంత్రివర్గం మైనారిటీ స్థితిలో పడినప్పుడు పంజాబ్ లో రాష్ట్రపతిపాలన విధించలేదని, మంత్రివర్గం నుంచి జనసంఘం వైదొలగిన తర్వాత కూడా బాదల్ ప్రభుత్వం ఆరు వారాలపాటు కొనసాగిందని ఈ కార్యవర్గం పేర్కొన్నది.

రాష్ట్రాల పట్ల కేంద్రం వైఖరిని విమర్శిస్తూ మరొక తీర్మానం చేశారు. కేంద్రం ఇలాంటి వైఖరిని కొనసాగిస్తే డి. ఎమ్. కె. ప్రతిపాదించినట్లుగా రాష్ట్రాలకు స్వపరిపాలన హక్కు ఇవ్వాలన్న వాదానికి బలం చేకూరడం అనివార్యం కాగలదని అకాలీదల్ హెచ్చరించింది.

కేంద్రం వైఖరి దేశంలో తీవ్ర పరిణామాలు సంభవించడానికి దారితీసేదిగా వున్నదనీ, నియంతృత్వపాలన ఎల్లప్పుడూ అంతర్యుద్ధానికి దారి తీయగలదని చరిత్ర చాటి చెబుతున్నదని కార్యవర్గం ఈ తీర్మానంలో హెచ్చరించింది.

కార్మికులకు ప్రాతినిధ్యం

(1వ పేజీ తరువాయి)

యజమానుల ప్రతినిధులుగా వ్యవహరిస్తున్నారని నిశదం చేశారు.

పెట్టుబడిదారులు తెలివితేటలతో ఇటువంటి వ్యవస్థ ఒకటి కల్పించారని తక్కువ జీతం ఇస్తూ యజమానులు అనేభావం వారిలో కల్పిస్తున్నారని వివరించారు.

ఒకర్ని నియమించే అధికారం, తీసివేసే అధికారం లేనంతకాలం మూడు నాలుగు వేల రూపాయలు వేతనం సంపాదిస్తున్నా అతను కార్మికుడే అని శ్రీ సంజీవరెడ్డి స్పష్టం చేశారు. ఒక్కొక్క కార్మికుడు ఒక్కొక్క విధంగా సంఘానికి దేశానికి సేవచేస్తాడన్నారు.

కార్మికులు దేశసేవ, సంఘసేవ, కార్మికులు న్యాయం సమకూర్చటం అనే భావంతో పనిచేయాలని ఎంతసేపటికి హెచ్చరికలు, పస్పెన్షన్లు, డిస్మిసుల భయంతో పనిచేయకూడదన్నారు. ఈ మనస్తత్వంలో మార్పువస్తే ఏఇద్దరు ముగ్గురు యజమానులు మాత్రమే పరిశ్రమకు నిజమైన యజమానులా కారని ఉద్యోగులందరే నిజమైన యజమానులనే భావం వారిలో వ్యాపిస్తే ఆ అధికారాన్ని వారు సక్రమంగా నిర్వహించగలిగితే నిజంగావారు సంఘాన్ని సంఘ ఆర్థిక పరిస్థితిని సమాజ స్వరూపాన్ని పూర్తిగా మార్చివేయగలరని ఆయన స్పష్టం చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యజమానులకు కార్మికులకు సమాన ప్రతిపత్తితో సమాన ప్రాతినిధ్యం హోదాతో చూడగలదని శ్రీ సంజీవరెడ్డి పునరుద్ఘాటించారు.

శ్రీ భగవంతరావు

శ్రీ అనగాని భగవంతరావు తమ ప్రసంగంలో జాతీయం చేయబడ్డ బ్యాంకులు జయప్రదంగా సంఘ ప్రయోజనాలను సాధించాలంటే బ్యాంకు యజమానులు, ఉద్యోగులు అన్యోన్య సహకారంతో సమాన భాగస్వాములుగా సమర్థవంతంగా తమ విధులను నిర్వహించాలని ఉద్బోధించారు.

అందుకు బ్యాంకుల నిర్మాణ, నిర్వహణ విధానంలో ఎన్నో మార్పులు రావలసి వున్నవన్నారు. రాజకీయాల ప్రాబల్యం లేకుండా పనులు తొందర తొందరగా జరిగేట్టు చేయాలన్నారు.

కేవలం బ్యాంకులను జాతీయం చేయటం అనే పెద్ద ప్రశ్న కాదని, దానివల్ల ఏమి ప్రయోజనం సంఘానికి కలిగిందనేదే ప్రధానమని ఆయన విశదం చేశారు.

కేవలం పరపతి కలుగచేయటమే పరమ ధ్యేయం కాదని, ఎటువంటి వారికి పరపతి సౌకర్యం కలుగచేయబడిందనేదే ప్రధానం అన్నారు. సాంఘిక న్యాయం కలగచేయటానికి చిన్న రైతుకు, చిన్న వ్యాపారస్తునికి, చిన్న పరిశ్రమదారునికి, చిన్న చిన్న వృత్తులు చేసుకునేవారికి వారి ఆర్థిక స్థోమతను బట్టి కాక వారి వృత్తి అవసరాలకు తగినట్లుగా ఆర్థిక సహాయం జరగాలని సూచించారు.

గత సంవత్సరం అనుభవంకొంత ప్రోత్సాహకరంగానే వుందని రాబోవు సంవత్సరంలో పూర్తి ప్రయోజనాలు పొందాలని ఆయన ఆశించారు.

శ్రీ పి. కోటయ్య తమ రిపోర్టులో దేశంలోని డబ్బులో 50 శాతం బ్యాంకులలో డిపాజిట్ల రూపంలో వుందని, 60 వేల మంది జనాభాకు ఒక బ్యాంకు మాత్రమే వుందని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో 10 వేల బ్యాంకులున్నాయని, ఇక ముందు నెలకు 150 చొప్పున పెరగగలవన్నారు. డిపాజిట్లు 5 వేల కోట్లు, అడ్వాన్సులు 4 వేల కోట్ల రూపాయలని, ఇక ముందు సంవత్సరానికి 15 శాతం చొప్పున పెరగగలవని వెల్లడిచేశారు.

ప్రస్తుతం బ్యాంకుపరిశ్రమలో 30వేలమంది అధికారులతో సహా 2 లక్షల 50 వేల మంది ఉద్యోగులున్నారని, ఉద్యోగుల సంఖ్య సంవత్సరానికి 2 శాతం చొప్పున పెరిగి 20 వేల మందికి సాలీనా ఉద్యోగ అవకాశాలు కల్పించగలవని తెలియచేశారు.

హైదరాబాద్ సర్కిల్ వారు ఇప్పటికి 15000మందికి వ్యవసాయదారులకు, 6000 మంది చిన్నతరహా పరిశ్రమదార్లకు సహాయం చేశారన్నారు. డిపాజిట్లు పెంచటానికి కృషి జరుగుతోందని, త్వరలో 50 కోట్లు నిలుపుతుందన్నారు. ఈ సర్కిల్ లో ప్రస్తుతం 190 బ్యాంకు బ్రాంచీలున్నాయని, త్వరలో 200కు పెంచుతామన్నారు.

శ్రీ కే. వి. సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ అధికారం లేకుండా వేతనాలు పుచ్చుకోవటం తప్ప కార్మికులే అని, వారంతా ఒక సంఘంగా ఏర్పడి పోరాటం సాగించాలన్నారు.

డబ్బు ప్రధానం కాదని, అధికారం ప్రధానమని, డైరెక్టర్ల బోర్డు అధ్యక్షులు ఒక్కరే అధికారి, మిగతా వారంతా సేవకులు అనేది [illegible]

తులసీదాసు జన్మస్థలంపై వివాదం

మద్రాసు అక్టోబర్ 11 : తులసీరామాయణంగా ప్రసిద్ధికెక్కిన రామచరితమానస్ వ్రాసిన తులసీదాసు జన్మస్థలమేదో ఖచ్చితంగా కనిపెట్టి నిర్ణయించేందుకు ఒక కమిటీ చేయాలని మొన్న మద్రాసు హిందీ ప్రచార సభలో జరిగిన ఒక సదసులో సూచించటం జరిగింది.

15, 16 శతాబ్దాలకుచెందిన తులసీదాసు గొప్ప భక్తుడు కవి. ఆయన జీవిత చరిత్రకు సంబంధించిన వి యాలను కుణ్ణంగా ఒక సద్భావేత్తల మిటి పరిశీలించాలి ఆయన జీవితంతో అతిసన్నిహితమైన సంబంధంగల ప్రాంతాలలో స్మారక చిహ్నాలు నెలకొల్పాలి అనిహిందీ ప్రచారసభ భవనంలో జరిగినసాహిత్య సదసులో నమితి 18వ వార్షికోత్సవ సదసులో శ్రీ సి. యు, త్రిపాఠి మాట్లాడారు. ఈ యన ఆచార్యరామచరన్ శుక్లా కుమారులు.

శ్రీ తులసీదాసు పుట్టిన చోటు చందాల్లా. ఉత్తరప్రదేశ్ లోని రాజాపూర్ అనుకుంటున్నారు కాని కొన్ని సంవత్సరాల క్రితం దీనిపై వివాదం తలెత్తింది.

సరయు, ఘాఘర నదుల సంగమంలోగల పరహాక్షేత్రంలో శ్రీ తులసీదాసు పుట్టారని శివాసింగ్ సరోజ వాదించారు. ఈ గ్రామం కూడా యు, పి. లో మైకానిగొండ జిల్లాలోనిది.

అమెరికనచే శ్రీ కృష్ణ నామ సంకీర్తనం

బొంబాయి, అక్టోబరు 11 పాటలుపాడ ఒక వింతయిన బృందం నిన్న ఇక్కడ సుపత్మాచౌక్ (ఇదివరకటి ప్లోరాఫౌంటెన్) వద్ద విశేషంగా జనాన్ని ఆకర్షించింది.

ఈ బృందంలోని సభ్యులు కాషాయ దుస్తులను ధరించారు. హిందూమతానికి తలకు పిలకమాత్రం వున్నది. వీరంతా కాలిఫోర్నియా (అమెరికా) నుంచి వచ్చారు. వీరు శ్రీ కృష్ణనామసంకీర్తనం చేశారు. అక్టోబరు 13నుంచి ఇక్కడ మూడు గంటలపాట జరిగే భారత సాధుసమాజ సమావేశాలలో పాల్గొనడానికి వచ్చారు. వీరు "కృష్ణభక్త సమాజం" సభ్యులని తెలిసింది.

టెహరాన్, అక్టోబరు 11 : నైఋతి ఇరాన్ లోని అబడన్ లో కొంతమంది ప్రయాణికులను దింపిన పిమ్మట, బాగ్దాద్ కు బలవంతంగా మరలించబడిన ఇరాన్ జెట్ విమానం నిన్న యిచ్చటకు తిరిగి వచ్చింది.

పరిషత్తుల, సమితుల స్థాయీ సంఘాల సంఖ్య తగింపు

ప్రభుత్వం సంకల్పం: సవరణ బిల్లు అంశాలపై మంత్రి రామస్వామి వివరణ

విశాఖపట్నం, అక్టోబరు 11 : జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితుల స్థాయీ సంఘాలు మరింత కట్టుదిట్టంగా పనిచేయగలిగేందుకు వాటి సంఖ్యను ఏడునుంచి మూడుకు తగ్గించాలని ప్రభుత్వం తలపెట్టింది: ఈ ప్రతిపాదన ననుసరించి అభివృద్ధి, సాంఘిక సంక్షేమం ఆర్థిక విషయాల స్థాయీ సంఘాలు మాత్రమే ఉంటాయి.

పంచాయతీ రాజ్ శాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి ఇటీవలఇక్కడసర్క్యూట్ హౌస్ లో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు.

ప్రస్తుతం కోరంలాని కారణంగా స్థాయీ సంఘాల సమావేశాలు జరపడం కష్టంగా ఉన్నదనీ, అందువల్ల సభ్యులు ఇతోధికంగా అసక్తిచూపి, సమావేశాలకు హాజరు కాగలిగేందుకు ఈ సంఘాలను సంఘటితం చేయాలని ప్రభుత్వం భావించిందనీ మంత్రి తెలియజేశారు.

పంచాయతీ సమితుల, జిల్లా పరిషత్తుల చట్టాన్ని సవరించేందుకు సంకల్పించిన బిల్లులో ఈ ప్రతిపాదనను పొందుపరచడం జరుగుతుందని శ్రీ రామస్వామి చెప్పారు. పంచాయతీరాజ్ సంస్థలకు ప్రత్యక్ష ఎన్నికలు జరపడం, మహారాష్ట్ర పద్ధతిలో జిల్లా పరిషత్తులకు కలెక్టరు హోదాగల అధికారులను చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లుగా నియమించడం వంటి విషయాలపై నిర్ణయం తీసుకున్నప్పుడు వాటిని కూడా బిల్లులో పొందుపరచవచ్చునని ఆయన తెల్పారు. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను ప్రత్యక్షంగా ఎన్నుకునే విషయమై ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి నిర్ణయం తీసుకోనలేదని కూడా వెల్లడించారు.

ప్రత్యక్ష ఎన్నికల ప్రతిపాదనలపై పరిషత్తు అధ్యక్షుల, సమితి అధ్యక్షుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు మంత్రివర్గం తం రాష్ట్రంలో పర్యటిస్తున్నారు.

పంచాయతీరాజ్ వ్యవస్థల పాలనను పటిష్టంచేసి, ఇప్పుడు కనిపించిన లోపాలను తొలగించేందుకు మరి కొన్ని ఇతర ప్రతిపాదనలను కూడా బిల్లులో పొందుపరచడం జరుగుతుందని మంత్రి చెప్పారు.

మంత్రి శ్రీరామస్వామి ఈ సమీపంలోని బక్కన్నపాలెం పంచాయతీ నూతన కార్యాలయ భవనానికి ప్రవేశోత్సవం జరుపుతూ, గ్రామాలను అభివృద్ధి పరచే నిమిత్తం పంచాయతీలు తమ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకోవాలనీ, కొన్ని రోడ్లు లేదా భవనాలు నిర్మిస్తే చాలదనీ అన్నారు. పాడి, కోళ్ల పెంపకం పరిశ్రమలను, గ్రామీణ పరిశ్రమలను పంచాయతీ ప్రోత్సహించాలని ఆయన సూచించారు.

మత్స్య పరిశ్రమాభివృద్ధి, రేవులు శాఖ మంత్రి శ్రీ ఎస్. ఆర్. ఎ. ఎస్. అప్పల నాయుడు గ్రామానికి కొత్తగా ఏర్పాటు చేయబడిన విద్యుత్ సరఫరా వసతులకు ప్రారంభోత్సవం జరుపుతూ, విశాఖ పట్టణం శీఘ్రగతిని పెద్దనగరంగా వృద్ధి చెందుతున్నందున చుట్టు పట్ల గ్రామాల రైతులు కాయగూరలు పండించి, నగరానికి సరఫరా చేయాలన్నారు. గ్రామానికి ఇప్పుడు విద్యుత్ సరఫరా సౌకర్యం ఏర్పడినందున నీటి పారుదల సదుపాయాలను కూడా వృద్ధి పరచుకొనవచ్చునన్నారు.

సర్పంచి శ్రీ పి. రామసూర్య అప్పారావు సభికులకు స్వాగతం చెప్పారు.

సమితి అధ్యక్షుడు శ్రీ పి. అప్పలనరసింహం, గ్రామోద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ డి. సత్యనారాయణ కూడా ప్రసంగించారు.

జోర్డాన్ పోర్టులో 13 మంది పాక్ జాతీయుల మృతి

ఇస్లామాబాద్, అక్టోబరు 11: జోర్డాన్ లో యిటీవల హుస్సేన్ రాజు సేనలకు, పాలస్తీనా గెరిల్లాలకు మధ్య జరిగిన పోరాటంలో 13 మంది పాకిస్తానీయులు మరణించినట్లు, మరో 17 మంది గాయపడినట్లు పాక్ విదేశాంగ కార్యాలయం నిన్న ప్రకటించింది.

Shilpi JI-4A/70 Tel.

బెంగాల్ లో మార్క్సిస్టు వ్యతిరేక ఫ్రంట్ కై కృషి

సి. పి. ఐ. జాతీయ మండలి నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 11: పశ్చిమబెంగాల్ లోని ఎనిమిది పార్టీల కూటమిలో బంగ్లా కాంగ్రెసును చేర్చించేందుకు, కొత్త కాంగ్రెస్ లోని ప్రజాస్వామిక శక్తులతో సహకరించవలసిదిగా ఈ తొమ్మిది పార్టీల ఫ్రంట్ కు నచ్చజెప్పేందుకు కృషిచేయాలని భారత కమ్యూనిస్టుపార్టీ (మితవాద) మొన్న దీక్ష వహించింది.

సి.పి.ఐ. జాతీయ మండలి తన రాజకీయ తీర్మానంలో ఈ విషయం పేర్కొంటూ కేరళలో సి.పి.ఎం. వోటమి, పశ్చిమబెంగాల్ లో మార్క్సిస్టులు గణనీయమైన శక్తిగా ఉన్న మరొక రాష్ట్రం— సహజంగానే గొప్ప ఆశలను రెచ్చగొట్టిందని తెలిపింది.

కనీసం ఎన్నికలలో విచ్ఛిన్నకర మార్క్సిస్టు శక్తులను, ప్రతీప శక్తులను ఎదుర్కొనేందుకు పశ్చిమబెంగాల్ లో విస్తృత ప్రాతిపదికపై ఒక ఫ్రంట్ ను ఏర్పాటుచేయడం అత్యంతావశ్యకం అని ఆ తీర్మానం తెలిపింది.

అయితే కాంగ్రెసును వ్యతిరేకించడమే లక్ష్యంగాగల బూజుపట్టిన భావాన్ని పట్టుకు ప్రాకులాడితే ఇది సాధ్యంకాదనికూడా తీర్మానం స్పష్టం చేసింది.

తాను అనుసరించిన రాజకీయ పంథా సరి అయినదని దేశంలో కలిగిన పరిణామాల బట్టి నిరూపితం అయినందుకు మండలి సంతృప్తి వ్యక్తంచేసింది. కేంద్రంలో వామ, ప్రజాస్వామిక పక్షాల సమైక్య ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్న లక్ష్యాన్ని సాధించేందుకు మరింత కట్టుదిట్టంగా, నిలకడగా కృషి చేయాలని విజ్ఞప్తి చేసింది.

ప్రజా సోషలిస్టుపార్టీలో సి.పి.ఐ. సంబంధాలు మెరుగుపడినందుకు మండలి హర్షం వ్యక్తం చేసింది. ఆ పార్టీతో అన్ని స్థాయిలలోనూ స్నేహపూర్వకము, ప్రయోజనకరము అయిన చర్చలు జరిపేందుకు చొరవ తీసుకుని కృషి చేయడం అవసరమని కూడా అది తెలిపింది.



మీ కోసము...అపూర్వమైన సౌందర్యము, రోజంతా తాజాదనము...
రెండు విధములుగా పనిచేసే సింథాల్ సబ్బుతో. సింథాల్ లో ప్రపంచములో తెల్ల ఎంతో బాగుగా పనిచేసే క్రిమినాశిని జి-11 (హెక్సాక్లోరోఫీన్) ఉంది.
జి-11 గల సింథాల్ మాత్రమే మిమ్మల్ని అందముగా తాజాగా ఉంచగలదు.
సింథాల్ నిజంగా దుర్గంధ నివారిణి సబ్బు

Interpub/GS/20 Tel

హిందూమహాసముద్రంలో రష్యన్ నౌకల ఉనికి

ప్రస్తుతం ప్రమాదంకాదని బ్రిటిష్ మంత్రి కిర్క్ వివరణ

లండన్, అక్టోబరు 11 : హిందూ మహాసముద్రంలో రష్యన్ నౌకల ఉనికి ప్రస్తుతం ఆందోళనకరంకాదని బ్రిటిష్ నౌకాయాన శాఖామంత్రి పీటర్ కిర్క్ నిన్న అన్నారు.

హిందూమహాసముద్రంలో గల రష్యన్ నౌకాబలం చాలా తక్కువ అని అయితే భవిష్యత్తులో అది విస్తరించదని చెప్పలేమని ఆయన అన్నారు.

శ్రీ కిర్క్ ప్రకటన ప్రభుత్వంలో అభిప్రాయ భేదాలను సూచిస్తోందని ఒక బ్రిటిష్ పత్రిక తెలిపింది.

హాంగ్‌కాంగ్, అక్టోబరు 11 : లావోస్ పై అమెరికా తన దురాక్రమణ యుద్ధాన్ని అధికతరం చేస్తున్నదని ఆరోపిస్తూ ఉత్తర వియత్నాం విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది.

కంపోస్టుఎరువులఉత్పత్తికృషి: రైతులకు బహుమతి పథకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 11 :కంపోస్టు ఎరువుల ఉత్పత్తిలో ఉత్తమ కృషి చేసిన రైతులకు బ్యాంకు వారీగా బహుమతులు అందజేసే పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం 1970—71 సంవత్సరానికి రూపొందించింది. రాష్ట్రంలోని 321 బ్యాంకులకు మొత్తం 16050 రూపాయలు ఈ బహుమతుల కింద అందజేస్తారు.

కంపోస్టు ఎరువుల ఉత్పత్తిలో ఒక్కొక్క బ్యాంకులో ఉత్తమ కృషిచేసిన రైతులకు 50 రూపాయలు చొప్పున వ్యవసాయ సంబంధిత బహుమతిగా ఇస్తారు. బ్యాంకు స్థాయిలో గ్రామాలలో కంపోస్టు ఎరువుల ఉత్పత్తిని ప్రోత్సహించడం ఈ పథకం లక్ష్యమని ఒక ప్రభుత్వ ప్రకటన తెలిపింది.

సిద్దిపేటలో తెలంగాణా ప్రజాసమితి కార్యాలయం

హైదరాబాదు, అక్టోబరు 11: డాక్టర్ ఎం. చెన్నారెడ్డి తెలంగాణాప్రజాసమితి అధ్యక్షులు, శ్రీ వి. బి. రాజు తెలంగాణా వ్యవస్థాపకుడు అధ్యక్షులు సంయుక్తంగా 5, 6 తేదీలలో సిద్దిపేట తాలూకా సభా నియోజకవర్గంలో పర్యటించారు.

శ్రీయుతులు అచ్యుతరెడ్డి, పి. నరసింగరావు, బి. రాజారాం, ఎ. మదనమోహన్, ఎస్. వెంకట్రామారెడ్డి, సిద్దిపేట్ లలో కలసి పర్యటించారు. ఇబ్రహీంపూరు, తిమ్మాపూర్, బండిపల్లి గ్రామాలను సందర్శించి, బహిరంగసభలలో ప్రసంగించారు.

సిద్దిపేటలో నవంబరు 15 న శాసనసభ ఉప ఎన్నిక జరగనున్నందున, అక్కడ ప్రజా ఎన్నికల పద్ధతుల పరాజయానికి డాక్టర్ చెన్నారెడ్డి [illegible]

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3 Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667 & 5226